ప్రజాశక్తి

మంగళవారం 2 డిసెంబర్ 2025 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

పత్తి కొనుగోళ్లలో అక్రమాలపై విచారణ

ఎట్టకేలకు స్పందించిన ప్రభుత్వం - సిఐడి విచారణ ప్రారంభం - పలుచోట్ల రికార్డుల పరిశీలన?

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

సిసిఐ ఆధ్వర్యంలో గతేడాది జరిగిన పత్తి కొనుగోళ్లలో అక్రమాలపై ఫిర్యాదుల నేపథ్యంలో సిఐడి విచారణకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. సిఐడి డిఎస్‌పి రమేష్‌బాబు ఆధ్వర్యంలో అధికారులు పలు కొనుగోలు కేంద్రాలు, సిసిఐ ప్రాంతీయ కార్యాలయంలో రికార్డులు సోమవారం పరిశీలించినట్లు తెలిసింది. అక్రమాలపై కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కూడా సిసిఐ ఉన్నతాధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేశారు. అప్పట్లో సిసిఐ గుంటూరు మేనేజర్‌ను కూడా బదిలీ చేశారు. ప్రధానంగా సిసిఐ ద్వారా పత్తి కొనుగోలులో రైతుల నుంచి వ్యాపారులు కొనుగోలు చేయడం, తరువాత వ్యాపారులు సిసిఐకి విక్రయించి రైతుల పేర్లతో నమోదు చేయడం, తేమ శాతం ఎక్కువగా ఉందని కొనుగోలు కేంద్రానికి వచ్చిన సరుకును బయ్యర్లు తిరస్కరించడం పరిపాటైంది. ఇదే సరుకును తక్కువ ధరకు మార్కెట్‌లో రైతుల నుంచి దిగువ స్థాయి వ్యాపారులు కొనుగోలు చేస్తారు. ఆ తరువాత ఇదే సరుకు రైతులు సిసిఐకి విక్రయించినట్టు రికార్డులు చూపిస్తారు. రైతులకు కనీస మద్దతు ధర ఇవ్వకపోయినా ఇచ్చినట్టుగా చూపుతారు. ఇలా గతేడాది కొన్ని అవకతవకలు జరిగినట్టు ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి.

గుంటూరులోని ఓ పత్తి కొనుగోలు కేంద్రం

గతేడాది కనీస మద్ధతు ధర క్వింటాలుకు రూ.7521 నిర్ధారించగా రైతులకు రూ.5 వేలకు మించి దక్కలేదు. రెండో రకం పత్తి క్వింటాలు రూ.7121గా నిర్ధారించారు. సిసిఐ ఆంక్షల నేపథ్యంలో ఎక్కువ మంది రైతులు బహిరంగ మార్కెట్‌లోనే విక్రయిస్తున్నారు. గతేడాది కనీస మద్దతు ధర రాక ఎక్కువ మంది రైతులు నష్టపోయారు. ఈ ఏడాది కనీస మద్దతు ధర రూ.8110గా నిర్ణయించగా రైతుల నుంచి రూ.ఐదారు వేలకే వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. మరోవైపు పత్తి నాణ్యత, కొనుగోలుకు అవలంబిస్తున్న టెండర్ల ప్రక్రియ, దిగుబడి తదితర అంశాలను పరిశీలించేందుకు ముంబాయికి చెందిన సిసిఐ కేంద్ర కార్యాలయం నుంచి (సిలికాట్) బృందం సోమవారం గుంటూరు వచ్చింది. పలు కొనుగోలు కేంద్రాలను ఈ బృందం తనిఖీ చేసింది. నిర్ధేశిత ప్రమాణాల మేరకు కొనుగోలు జరుగుతుందా లేదా అని ఈ బృందం పరిశీలిస్తోంది. మంగళవారం కూడా ఈ తనిఖీలు కొనసాగనున్నాయని అధికారులు తెలిపాయి. ఈ బృందం తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ పరిధిలోని నాలుగు సిసిఐ బ్రాంచీల్లోని కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తుంది.

అభివృద్ధి లేకుండా మలివిడత భూసేకరణ తగదు

అమరావతి రైతులను, ప్రజలను అడకత్తెరలో పెట్టిన కూటమి ప్రభుత్వం : సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాబూరావు

ప్రజాశక్తి -గుంటూరు

మాట్లాడుతున్న బాబూరావు

రాజధాని కోసం ముందుగా ఇచ్చిన భూములను అభివృద్ధి చేయకుండా మరోసారి భూ సమీకరణ తగదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సి.హెచ్. బాబూరావు అన్నారు. రాష్ట్రానికి కావాల్సింది కార్పోరేట్ రాజధాని కాదని, ప్రజా రాజధాని నిర్మాణం చేయాలని కోరారు. బ్రాడీపేటలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాశం రామారావు అధ్యక్షతన సోమవారం జరిగిన సమావేశంలో బాబూరావు మాట్లాడుతూ రాజధాని అమరావతి విషయంలో కూటమి ప్రభుత్వం కూడా మాట తప్పుతోందన్నారు. గతంలో వైసిపి మూడు రాజధానుల పేరుతో అమరావతిని నిర్వీర్యం చేసిందని, నాడు ప్రపంచస్థాయి రాజధాని అని ఊరించి, ఇప్పుడు రెండోదశ భూములు ఇవ్వకపోతే మున్సిపాలిటీగా మిగిలిపోతుందని చంద్రబాబు అంటున్నారని విమర్శించారు. గత పదేళ్లలో కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలోని టిడిపి, వైసిపి ప్రభుత్వాలు అమరావతి రైతులు, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో విఫలమయ్యాయన్నారు. మూడేళ్లలో రైతుల ప్లాట్లు అభివృద్ధిచేసి ఇస్తామని నమ్మబలికి, పదేళ్లయినా ఇప్పటికీ ప్లాట్లు చూపలేదని, అభివృద్ధి చెయ్యలేదని చెప్పారు. ఉపాధి కల్పన, ఉచిత విద్య, వైద్యం, గృహవసతి.. ఇంకా ఎన్నెన్నో హామీలను చట్టబద్ధంగా చేసి, వాటిని పాలకులు తుంగలో తొక్కారన్నారు. రూ.లక్ష కోట్లు అవసరమని చెబుతున్నా, రాజధానికి కేంద్ర ప్రభుత్వం ఇప్పటికీ రూ.1500 కోట్లే ఇచ్చిందన్నారు. విభజన చట్టం ప్రకారం రాజధాని నిర్మాణ బాధ్యత కేంద్రానిదే అయినా అప్పులతో సరిపెడుతున్నారని, గ్రాంట్లు మాత్రం ఇవ్వట్లేదని విమర్శించారు. రాజధానికి ప్రధాని మోడీ రెండుసార్లు శంకుస్థాపన చేసినా చెంబుడు నీళ్లు, గుప్పెడు మట్టి తప్ప దక్కింది ఏమీ లేదన్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శంకుస్థాపన చేయటం తప్ప, నిధులపై, చట్టంపై, రైతుల రుణాలపై కనీసం ప్రకటన చేయలేదన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ అని చెప్పే చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చెప్పుకుంటూ అమరావతికి నిధులు ఇవ్వకపోయినా నోరు మెదకుండా ఉంటున్నారని విమర్శించారు. 54

▶ 2లో

స్థలాన్ని పరిశీలిస్తున్న ఎపిఐఐసి అధికారులు

ఖాళీగా ఉందని.. తేరగా కాజేద్దామని..

- రూ.50 లక్షల ఎపిఐఐసి స్థలం కబ్జాకు యత్నం
- గుర్తించి రక్షణ చర్యలు చేపట్టిన అధికారులు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మంగళగిరి - తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెంలో ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (ఎపిఐఐసి) అధీనంలో ఉండాల్సిన భూమి కబ్జాదారుల పాలైంది. పారిశ్రామికవాడలోని సర్వే నంబరు 703/1లో సుమారు రూ.50 లక్షల విలువైన నాలుగు సెంట్ల స్థలంలో కొన్నేళ్ల క్రితం ఎపిఐఐసి అధికారులు తాగునీటి మోటారు షెడ్ నిర్మించారు. కాలక్రమేణా మోటారు షెడ్ నిరుపయోగంగా మారడంతో ఎవరూ పట్టించుకోలేదు. దీంతో షెడ్ స్థలంలో కంపచెట్లు పెరిగాయి. ఇటీవల ఖాళీ స్థలంలో పెరిగిన కంపచెట్లను నగరపాలక సంస్థ పారిశుధ్య కార్మికులు తొలగించి శుభ్రం చేశారు. దీంతో ఆ స్థలంపై కబ్జాకోరుల కన్ను పడింది. కూరగాయల దుకాణం ఏర్పాటు పేరుతో స్థలాన్ని కబ్జా చేసుకునేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. రెండ్రోజుల క్రితం అక్కడున్న విద్యుత్ స్తంభానికి విద్యుత్ మీటరు సైతం బిగించారు. ఈ విషయం తెలుసుకున్న గుంటూరు జోన్ ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ (ఐలా) కమిషనర్ రహీమ్ సోమవారం తన సిబ్బందితో ఆ స్థలాన్ని పరిశీలించారు. విద్యుత్ మీటరు తొలగింపునకు ఆదేశాలిచ్చారు. స్థలం చుట్టూ ప్రహరీ నిర్మించాలని సిబ్బందికి చెప్పారు.

కిలోకుపైగా గంజాయి స్వాధీనం

ఇద్దరు యువకుల అరెస్టు

- 3 లో

గుండిమెడ గ్రామంలో ధాన్యం తడవకుండా పట్టాలు కప్పుతున్న రైతులు

రోడ్లపై ఆరబెట్టిన ధాన్యం

తుపాను ప్రభావంతో దాన్యం తడవకుండా పట్టాలతో కప్పుతున్న రైతులు

పంటను కాపాడుకునే తంటా..

చిర్రావూరులో రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేస్తూ, లారీలకు లోడింగ్ చేస్తున్న ప్రైవేట్ వ్యాపారులు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్: తుపాను నేపథ్యంలో ధాన్యాన్ని కాపాడుకోవడానికి రైతులు తీవ్రంగా కృషి చేస్తున్నారు. చిర్రావూరు, గుండిమెడ గ్రామాల్లో కోతలు పూర్తయిన ధాన్యాన్ని రహదార్లపై ఆరబెట్టుకుంటున్నారు. ఈ క్రమంలో తుపాను ప్రకటనలతో వారిలో కంగారు మొదలైంది. కొందరు ధాన్యాన్ని బస్తాలకు నింపి టార్పాలిన్ పట్టాలు కప్పుతున్నారు. అయితే వానొస్తే మొత్తం మునిగిపోతామని భయపడిన రైతులు కొంతమంది బస్తా రూ.1350-1400కే ప్రైవేటు వ్యాపారులకు అమ్ముకుంటున్నారు. బస్తా ధాన్యానికి ప్రభుత్వం మద్దతు ధర రూ.1790 ప్రకటించినా తాజా పరిస్థితుల్లో రైతులు బస్తాకు రూ.400 వరకూ నష్టపోతున్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకుందామనుకుంటే తేమశాతం 17 లోపే ఉండాలంటూ కొనడం లేదని చిర్రావూరుకు చెందిన రైతులు వాపోయారు.

మంచికల్లులో మరో పోలింగ్ కేంద్రం

ప్రజాశక్తి - రెంటచింతల

మండలంలోని మంచికల్లు గ్రామంలో మరో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తూ నిర్ణయించినట్లు తహశీల్దార్ మేరీ కనకం తెలిపారు. ఇప్పటి వరకు నాలుగు కేంద్రాలున్నాయని, మండలంలోని 11 గ్రామాల్లోని ఓటర్ల సంఖ్య 40595 ఉండగా మంచికల్లులో 3428 మంది ఓటర్లున్నారని, 266 నంబరుతో కొత్త కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని వివరించారు.

500 జనాభా గల తండాలను పంచాయితీలుగా గుర్తించాలని వినతి

ప్రజాశక్తి - అచ్చంపేట

500 మంది జనాభా కలిగిన సుగాలి తండాలను పంచాయతీలుగా గుర్తించాలని వైసిపి ఎస్టీ సెల్ నియోజవర్గ అధ్యక్షులు రామకోటి స్వామి నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం గ్రీవెన్స్‌లో ఎంపిడిఒ కె.శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. అచ్చంపేట మండలం మాదిపాడు గ్రామ శివారు జడపల్లి మోటు తండా, కంచుబోడు తండా, గింజుపల్లి తండా, తాడువాయి శివారు తండాలు, కొండూరు శివారు తండాలు, నీలేశ్వర పాలెం తండాలను ప్రత్యేక పంచాయతీలుగా గుర్తించాలని కోరారు. రహదారులు, తాగునీరు, అభివృద్ధికి ఆమడ దూరంలో తండావాసులు జీవిస్తున్నారని, వారికి సదుపాయాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో రామావత్ కృష్ణ నాయక్, మూడవతు మంత్రియా నాయక్, బాణావత్ సక్రియ నాయక్, మూడవ వాస్య నాయక్, బాణావత్ మంగే నాయక్ పాల్గొన్నారు.

అధ్యాపకుడు షేక్ బాజీకి జాతీయ ఇన్‌స్పిరేషన్ అవార్డు

ప్రజాశక్తి - పెదకూరపాడు : శారద ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ ఏడాది జాతీయ ఉపాధ్యాయ ఇన్స్పిరేషనల్ అవార్డును మండలంలోని కనెగండ్ల గ్రామానికి చెందిన హిందీ అధ్యాపకులు షేక్ బాజీ అందుకున్నారు. అవార్డును హైదరాబాదులో జరిగిన కార్యక్రమంలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పెద్దకూరపాడు శ్రీ కాకతీయ విద్యాసంస్థల కరస్పాండెంట్ లలిత బాబు, ఇందిరా దేవి మాట్లాడుతూ అధ్యాపకులు నిరంతర విద్యార్థులేనని బాజీ నిరూపించారన్నారు. మార్పులు అనుగుణంగా విద్యార్థులకు ఉత్తమ బోధనలో బాజీ ముందుంటారని అభినందనలు తెలిపారు.

కరాటే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన వసుధకు కేంద్ర మంత్రి అభినందన

ప్రజాశక్తి - గుంటూరు

రాజమహేంద్రవరంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన కె.వసుధను, కోచ్ మహేష్‌ను కేంద్ర గ్రామీణాభివృద్ధి, టెలీ కమ్యూనికేషన్ శాఖ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అభినందించారు. అరవింద హైస్కూల్‌లో చదువుతున్న వసుధ జెకె గోజూర్యో కరాటే అకాడమీలో నేర్చుకుంటూ ప్లస్ ఫిఫ్టీ కేజీ విభాగంలో మొదటి స్థానం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవడం అభినందనీయమన్నారు. 14 నుంచి 19 వరకు ఇండోర్లో జరిగే పోటీల్లోనూ విజయం సాధించాలని ఆకాంక్షించారు.

అభివృద్ధి లేకుండా మలివిడత భూసేకరణ తగదు

(మొదటి పేజీ తరువాయి)

వేల ఎకరాలు ప్రభుత్వం వద్ద ఉన్నా రాజధానిని అభివృద్ధి చేయలేని పాలకులు లక్ష ఎకరాల వరకు సమీకరిస్తామనటం హాస్యాస్పదంగా ఉందన్నారు. అమరావతిలో రైతులతోపాటు కూలీలు, కార్మికులు, పేదలు, బలహీనవర్గాలను కూటమి ప్రభుత్వం పూర్తిగా విస్మరిస్తున్నదన్నారు. అమరావతిలో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించలేదని, విధాన నిర్ణయాల్లో ప్రజలకు భాగస్వామ్యం కల్పించట్లేదని, రాజధానిని, అమరావతిని రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి దించుతున్నారని విమర్శించారు. ఈ భారమంతా అమరావతి, రాష్ట్ర ప్రజలపైనే పడుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థలకు అమరావతిలో కేటాయించిన భూములకు ఎకరానికి రూ.నాలుగు కోట్లు వసూలు చేసి, కార్పొరేట్ సంస్థలకు, స్టార్ హోటళ్లకు రూ.50 లక్షలకు ఇవ్వడం దారుణమన్నారు. ప్రజా రాజధాని పేరుతో కార్పొరేట్ రాజధాని నిర్మాణం చేయటం తగదని, సిఆర్‌డిఎ మాస్టర్ ప్లాన్ రూపొందించి, క్యాపిటల్ రీజియన్‌లోని ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాలను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చిన పాలకులు, దానిని పూర్తిగా విస్మరించారన్నారు. రాజధానిలో అభివృద్ధి కాదు, భూ సమీకరణ మాత్రమే అన్‌స్టాపబుల్‌గా సాగుతోందన్నారు. రైతులు ప్రజల అభిప్రాయాలను ఖాతరు చేయకుండా, బెదిరింపులతో భూముల సమీకరణకు పూను కోవడం సమంజసం కాదన్నారు.

సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజీ మాట్లాడుతూ పేదల ఇళ్లకు పట్టాలిస్తామని ఎన్నికలప్పుడు టిడిపి కూటమి హామీనిచ్చిందన్నారు. ఎన్నో ఏళ్ల నుండి ప్రభుత్వ భూముల్లో ఇళ్లేసుకుని నివాసం ఉంటున్న వారికి ఇళ్ల పట్టాలు ఇవ్వాలని కోరారు. టిడ్కో గృహాలకు డిపాజిట్లు చెల్లించినా ఇంతవరకు ఇళ్లు స్వాధీనం చేయని వారికి వెంటనే చేయాలని, రాజీవ్‌గృహకల్ప, టిడ్కో ఇళ్లకు, జగనన్న కాలనీలకు మౌలిక వసతులు కల్పించాలని, వర్షాల కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. వర్షాభావం వల్ల వరిధాన్యాన్ని తేమశాతం ఎక్కువగా వుందని చెబుతూ ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనగోలు చేయట్లేదన్నారు. మారిన వాతావరణ పరిస్థితులలో రైతులు వచ్చినకాడికి అమ్ముకోవాల్సిన పరిస్థితులు ఏర్పాడ్డాయన్నారు. ఈ నేపథ్యంలో రైతుల్ని ఆదుకోవాల్సి బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఇదిలా ఉండగా పలు సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తీర్మానాలను సమావేశంలో ఆమోదించారు. ప్రభుత్వ ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ స్థలాల్లో ఉంటున్న వారికి పట్టాలు ఇవ్వాలని, ఇళ్ల స్థలాలు లేని వారికి స్థలాలు చూపించాలని, గతంతో ప్రభుత్వాలు కట్టించిన రాజీవ్ గృహకల్ప, టిడ్కో గృహాలు, జగనన్న కాలనీలలో మౌళిక వసతులు కల్పించాలని, గుంటూరు ఛానల్ పోడిగింపుకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని, నల్లమడ వాగు, గుంటూరు ఛానల్ ఆధునీకరణ చేసి వర్షాల సందర్భంగా పటనష్టాన్ని నివారించాలని, ధాన్యాన్ని తేమశాతంతో సబంధలేకుండా ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనాలని కోరుతూ తీర్మానాలను ఆమోదించారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఇ.అప్పారావు, ఎన్.భావన్నారాయణ, ఎన్.నళినీకాంత్, బి.వెంకటేశ్వర్లు, నాయకులు ఎల్.అరుణ, డి.శ్రీనివాసకుమారి, వి.జవహర్‌లాల్, ఎస్.ఎస్.చెంగయ్య, పి.కృష్ణ, బి.లక్ష్మణరావు, ఎమ్.ఎ చిష్టీ, కె.అజయ్‌కుమార్, యు.దుర్గారావు పాల్గొన్నారు.

35 ఏళ్లు దాటిన మహిళలకు ఉచితంగా 16 రకాల పరీక్షలు

ప్రజాశక్తి - మాచర్ల

జాతీయ అర్బన్ ఆరోగ్య మిషన్ (ఎన్‌యూహెచ్‌ఎం) సహకారం, ఈ-వైద్య ప్రైవేట్ లిమిటెడ్ భాగస్వామ్యంతో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో 'సఖి సురక్ష కార్యక్రమము'లో భాగంగా మెప్మా కార్యాలయంలో ఆరోగ్య శిబిరాన్ని సోమవారం మున్సిపల్ కమిషనర్ డి.వేణుబాబు ప్రారంభించారు. పట్టణంలోని డ్వాక్రా సంఘాలకు చెందిన 35 ఏళ్లు దాటిన మహిళలందరికీ ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రక్తపోటు, మధుమేహం, థైరాయిడ్, కొలెస్ట్రాల్, గుండె జబ్బులు, రక్తహీనత, బ్రెస్ట్, ఓరల్, సర్వైకల్ క్యాన్సర్ తదితర 16 రకాల వ్యాధుల నిర్ధారణకు పరీక్షలు నిర్వహిస్తారన్నారు. డాక్టర్ ఆయుష్ మాట్లాడుతూ ఆందోళన, కుంగుబాటు, ఒత్తిడి తదితర వాటిపై కౌన్సెలింగ్ ఇస్తామని, రిపోర్టులు ఆధారంగా ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రికి సిఫార్సు చేసి వైద్య సేవలందిస్తామని వివరించారు. డ్వాక్రా మహిళలు వైద్య పరీక్షలు చేయించుకున్న అనంతరం అర్హులైన మహిళలకు ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు అందజేశారు.

ఉప్పుటూరి సీతామహాలక్ష్మి ట్రస్ట్ సేవలు అభినందనీయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ప్రత్తిపాడు : మాజీ జెడ్‌పిటిసి ఉప్పుటూరి సీతామహాలక్ష్మి ట్రస్ట్ ద్వారా ప్రజలకు ఎన్నో సేవ కార్యక్రమాలు చేస్తున్నారని ఎమ్మెల్యే బి.రామాంజనేయులు అన్నారు. నియోజకవర్గ పరిధిలోని వట్టిచెరుకూరు మండలం పుల్లడిగుంటలో ఉప్పుటూరి సీత మహాలక్ష్మి 68వ జయంతి సందర్భంగా నియోజకవర్గంలోని నాలుగు మండలాల పేదలకు చీరలు పంపిణీ చేశారు. ఉప్పుటూరి చిన్న రాములు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పదో తరగతి విద్యార్థుల కోసం యుటిఎఫ్ రూపొందించిన మోడల్ టెస్ట్ పేపర్ల పుస్తకాన్ని ఈ సందర్భంగా పంపిణీ చేశారు. చిన్న రాములు కుమారుడు రామ్‌చౌదరి సేవా కార్యక్రమాల ద్వారా తల్లిదండ్రుల పేరు నిలబెడుతున్నారని అన్నారు.

అర్హత కలిగిన అందరికీ ఫించన్లు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు : అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పింఛను అందుతుందని టిడిపి మండల కన్వీనర్ గింజుపల్లి శివరాంప్రసాద్ అన్నారు. మండలంలోని వంగిపురం, తిమ్మాపురం గింజుపల్లివారిపాలెం, పాతమల్లయపాలెంలో లబ్ధిదార్లకు ఆయన సోమవారం పింఛన్లు పంపిణీ చేశారు. గ్రీనింగ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కాసు పెంటరెడ్డి, కోటపాటి సదాశివరావు, ఎంపిటిసి పాలేటి సాంబశివరావు, వంగిపురం వైస్ ప్రెసిడెంట్ రామ్మోహన్, కుర్రి శ్రీనివాస్‌రెడ్డి, మోరకొండ పూర్ణచంద్రరావు, నాదెండ్ల వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమలో పింఛన్లు పంపిణీ చేసిన కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : వృద్ధులకు సామాజిక పింఛన్లను జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా సోమవారం పంపిణీ చేశారు. ఏ.టి. అగ్రహారం నాగవ లైన్‌లో ఝాన్సీ మాతా ఓల్డ్ ఏజ్ హోమ్ (వృద్ధుల ఆశ్రమం)లో ఉంటున్న వారికి పింఛను నగదును అందించారు. జిల్లాలో మొత్తం 2,56,904 మందికి రూ.111.34 కోట్లు పింఛను పంపిణీ చేస్తున్నామని, లబ్ధిదారుల్లో వృద్ధులు 1,18,174, వితంతువులు 70,112., చేనేతలు 3,862., గీతకార్మికులు 443, మత్స్యకారులు 570., ఒంటరి మహిళలు 11,330, చర్మకారులు 876., హిజ్రాలు 67, హెచ్ఐవి బాధితులు 2,614, కళాకారులు 77, డప్పు కళాకారులు 854, వికలాంగులు 24,835, దీర్ఘకాలిక రోగులు 1667, సైనిక సంక్షేమం 28, అభయహస్తం 3,994, రాజధానిలో నిరుపేదలకు 17,401 చొప్పున ఉన్నట్లు వివరించారు. కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ టి.విజయ లక్ష్మి, నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస రావు, వార్డు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

తంగెడ వద్ద కాలుష్య నమూనాల సేకరణ

ప్రజాశక్తి - దాచేపల్లి : తంగెడ కృష్ణానదిలో కాలుష్య తెప్పల నమూనాలను తహశీల్దార్ జి.శ్రీనివాసయాదవ్ సోమవారం సందర్శించి నమూనాలు సేకరించారు. కాలుష్యం ఎక్కడ నుండి వచ్చిందో దర్యాప్తు చేస్తున్నామని, సమాచారాన్ని పల్నాడు జిల్లా కలెక్టర్‌కు నివేదిస్తామని చెప్పారు. అనంతరం కలెక్టర్ ఆదేశాల మేరకు తదుపరి చర్యలుంటాయన్నారు.

ధాన్యం అమ్మాలంటే రైతుసేవ కేంద్రాల్లో నమోదు చేసుకోండి

ప్రజాశక్తి-నకరికల్లు

మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలును ప్రారంభించినట్లు పల్నాడు జిల్లా వ్యవసాయ శాఖాధికారి జగ్గారావు తెలిపారు. ద్విత్వ తుపాను నేపథ్యంలో నకరికల్లు, నరసింగపాడు గ్రామాల్లో కోత కోయడానికి సిద్ధంగా ఉన్న వరి పొలాలను ఆయన సోమవారం పరిశీలించారు. రైతులు రైతుసేవా కేంద్రాల్లో సిబ్బందిని సంప్రదించి పిపిసి పోర్టల్‌లో పేర్లు నమోదు చేసుకుంటే వారి ధాన్యాన్ని కొంటారని చెప్పారు. కొనుగోలు కేంద్రాల వద్ద గోనే సంచులు, హమాలీల చార్జీలు, రవాణా ఛార్జీలను ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి దేవదాసు, ఏఈఓ కె.దిలీప్, గ్రామ వ్యవసాయ సహాయకులు షేక్ ముస్తక్, జి.సునీల్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ముప్పాళ్ల

ధాన్యంలో తేమ 17 శాతమే ఉండేటట్లు చూసుకోవాలని రైతులకు మండల వ్యవసాయాధికారి ఎస్.శ్రీధర్‌రెడ్డి సూచించారు. గోళ్లపాడు గ్రామంలో కోసిన వరిపంటను ముప్పాళ్ల జిడిసిఎమ్ఎస్ సొసైటీ సిబ్బందితో కలిసి ఏవో పరిశీలించారు. తేమశాత 17శాతం ఉంటేనే మద్దతు ధర బస్తా (75 కిలోలు)కు రూ.1790 వస్తుందని చెప్పారు. పంటను అమ్ముకునేవారు తొలుత రైతుసేవ కేంద్రాల్లో నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఈవో శేషుబాబు, జిడిసిఎస్ సిబ్బంది మురళి, కోటి, విఎఎ చాందిని పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వెల్దుర్తి

తుపాను నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయాధికారి బాలాజీ గంగాధర్ సూచించారు. పొలాలను పరిశీలించిన ఆయన మాట్లాడుతూ నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, మిర్చి పొలాల్లో తేమ ఉంటే యూరియాను చల్లుకోవాలని చెప్పారు. ఎక్కువ తేమ ఉంటే మిర్చి పూతకు నల్లి వచ్చే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో రైతులు వి.వెంకటరెడ్డి, ఎన్.వెంకటరెడ్డి పాల్గొన్నారు.

నకరికల్లు మండలంలో ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న పల్నాడు జిల్లా వ్యవసాయాధికారి జగ్గారావు

నేడు ఎస్ఆర్ఎంలో ఐఐసి ప్రాంతీయ సమ్మేళనం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో మంగళవారం ప్రతిష్టాత్మకంగా జరిగే ఇనిస్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ 2025 ప్రాంతీయ సమ్మేళనానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ పరిధిలోని ఉన్నత విద్యాశాఖ మాజీ కార్యదర్శి డాక్టర్ ఆర్ సుబ్రహ్మణ్యం ముఖ్యఅతిథిగా హాజరై సమ్మేళనాన్ని ప్రారంభించనున్నారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ గ్రూప్ సీఈఓ మరియు ఐఏఎస్ అధికారిణి పి ధాత్రి రెడ్డి, ఎన్ ఆర్ డీ సీ సీనియర్ రీజినల్ మేనేజర్ డాక్టర్ బిజయ్ కుమార్ సాహూ, అమరావతిలోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ముఖ్య కార్యదర్శి జి కష్ణన్ లు విశిష్ట అతిథులుగా సమ్మేళనానికి హాజరవుతున్నారు. విద్యార్థులు అధ్యాపకుల్లో ఆవిష్కరణ మరియు నూతన పరిశ్రమల వ్యవస్థాపక సంస్కృతిని పెంపొందించేందుకు అవసరమైన అవగాహన కార్యక్రమాలను సమ్మేళనంలో సమీక్షించనున్నారు. దేశం నడుమూలల నుంచి సుమారు 150 మంది ఆవిష్కర్తలు అంకుర సంస్థలు విచ్చేస్తున్నాయని నిర్వాహకులు పేర్కొన్నారు. సమ్మేళనంలో భాగంగా పరిశోధనా రంగంలో ఉన్న విద్యార్థులు అధ్యాపకుల మధ్య బంద చర్చలు ఓపెన్ హౌస్ కార్యక్రమాలు, అంకుర సంస్థల ప్రదర్శనలు, నూతన ఐడియాల వ్యక్తీకరణ, పోస్టర్ ప్రజెంటేషన్లు ఉంటాయని పేర్కొన్నారు.

IN THE COURT OF THE IV ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) :: GUNTUR
E.P. No.270 of 2024 IN
O.S. No. 1064/ 2019

Between
Putta Srinivasa Rao ... DHR
and
Ganeshan Muthaiah ... JDR

To: Ganeshan Muthaiah, S/o Muthaiah, Proprietor, Surya Traders & Order Suppliers, R/o. D.No.37-176, 1st line, Rajeev Gandhi Nagar, Guntur.

పై నెంబరు ఇ.పి.లో ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టువారి ద్వారా ఎన్నిసార్లు ఇ.పి.సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారు మీకు సమన్లు సబ్స్టిట్యూట్ సర్వీస్ ద్వారా పేపరు ప్రకటనకు ఆర్డరు వేస్తూ, మీ యొక్క హాజరు నిమిత్తం ది.10-12-2025వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజున ఉదయం గం॥ 10-30 ని॥ లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ వకీలు గారి ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల శ్రీ కోర్టువారిచే మీ పరోక్షముగా తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము)

వాయిదా తేది: 10-12-2025 **ఇట్లు:**

బి. రమేష్,
వాది తరపు న్యాయవాదులు
సెల్ నెం.90008 40043, 78931 15011

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టు నందు.. నరసరావుపేట.
O.S No:165/2018

బిట్వీన్:
ఆవుల భాగ్యలక్ష్మి .... వాది
మరియు
1) తోట నాగేశ్వరరావు (Died) మరియు ఇతరులు .... ప్రతివాదులు

D11) తోట సతీష్ కుమార్ S/o. నాగేశ్వరరావు (Late)
D12) తోట వినోద్ కుమార్ S/o నాగేశ్వరరావు (Late)
D13) తోట ఆదినారాయణ S/o నాగేశ్వరరావు (Late)
D11,D12,D13 ముగ్గురి అడ్రెస్: R/D No:35-89, నున్నవారి వీధి, పురుషోత్తమ పట్నం, చిలకలూరిపేట పట్టణం, పల్నాడు జిల్లా.

పై నెంబర్ దావాలో శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేసి ఉన్నారు. కావున శ్రీ కోర్టు వారు ది. 16-12-2025 న మీ హాజరు నిమిత్తం వాయిదా వేసి ఉన్నారు. కావున తమరు సదరు వాయిదా తేదీన ఉదయం 10:30 ని.లకు శ్రీ పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా కానీ లేదా న్యాయవాది గారి ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై దావా మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

శ్రీకోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం
వాయిదా ది.16-12-2025

ఇట్లు
ఎస్.వి.రమణా రెడ్డి,
న్యాయవాది, నరసరావుపేట,
పల్నాడు జిల్లా. సెల్ : 9908670264

దోపిడీలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరులోని వివిధ ప్రాంతాల్లో మోటార్ వాహనాల దొంగతనాలు దారి దోపిడీలకు పాల్పడుతున్న వ్యక్తిని నల్లపాడు పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. దక్షిణ మండల డిఎస్పి భానోదయ వెల్లడించిన వివరాల ప్రకారం నిందితుడి నుండి మూడు ద్విచక్ర వాహనాలను, ఒక ఆటోను, ఒక సెల్ ఫోనును రికవరీ చేశామన్నారు. గుంటూరు వికాస్ నగర్‌కు చెందిన ఉప్పుతల శ్రీకాంత్ గత కొంత కాలంగా దొంగతనాలకు పాల్పడుతున్నారు. గత నెల 23నమిర్చి యార్డు వద్ద ఒక వ్యక్తిని బెదిరించి సెల్ ఫోన్, డబ్బులు దోపిడి చేశారు. ఈమేరకు బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడ్ని అరెస్టు చేసినట్టు డిఎస్పి భానోదయ తెలిపారు. నల్లపాడు సిఐ వంశీధర్ ఆధ్వర్యంలో ఎస్సై మహేష్ కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గ్రామస్థాయి అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయం : ఎమ్మెల్యే బూర్ల

ప్రజాశక్తి - పెదనందిపాడు

గ్రామస్థాయి అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అన్నారు. సోమవారం మండలంలోని పాలపర్రు,అన్నవరం గ్రామాల్లో పలు అభివద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాలలో పాల్గొన్నారు. వృద్ధులు, వితంతువులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. పాలపర్రులో జిడిసిఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎరువుల గూడెంను మాజీమంత్రి మాకినేని పెదరత్తయ్య, డీసీఎంఎస్ చైర్మన్ వడ్డాణం హరిబాబుతో కలిసి ప్రారంభించారు. మండలంలో ఆయా గ్రామాల్లోని వైద్య ఖర్చులు నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. పాలపర్రు గ్రామంలో 32 కుటుంబాలు పత్తిపాడు మార్కెట్ డైరెక్టర్ బండ్లమూడి ఉపేంద్రరావు ఆధ్వర్యంలో వైసీపీని వీడి టిడిపిలో చేరడంతో, వారికి టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీదేవి, తహశీల్దార్ హేనా ప్రియ, టిడిపి మండల అధ్యక్షులు కోడూరి రాంబాబు, టిడిపి పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షులు జంపని హనుమంతరావు, జిల్లా తెలుగు రైతు ఉపాధ్యక్షులు మోపర్తి చెంచయ్య, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు చిన్నం ఈశ్వరమ్మ, మండల తెలుగు యువత అధ్యక్షులు పోపూరి రవి, గ్రామ పార్టీ అధ్యక్షులు నంగినేని వెంకటరావు, ఏబీ పాలెం సొసైటీ చైర్ పర్సన్ సయంపు పార్వతి, బండారు రాంబాబు, ఏడిఏ మోహన్ రావు, మండల వ్యవసాయ అధికారి ఐ సుబ్రహ్మణ్యం, టిడిపి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గేరా సుబ్బారావు, పలు శాఖల అధికారులు ఆయా గ్రామ టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రామాంజనేయులు

రాజధాని కార్మికులకు పరంజా శిక్షణ

ప్రజాశక్తి - తుళ్లూరు

ఎత్తైన ప్రదేశాలలో పనిచేసేటప్పుడు తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై 'ఎత్తు వద్ద పని - పరంజా' పై సిఆర్‌డిఎ అధికారులు శిక్షణా సెషన్ ను నిర్వహించారు. రాజధాని అమరావతి లోని ఎన్‌జివో హౌసింగ్ ప్రాజెక్ట్‌లో భద్రతా ప్రమాణాలను బలోపేతం చేయడానికి, కార్మికులకు అవగాహనను పెంచడానికి, నిర్దేశించిన నిర్మాణ భద్రతా ప్రోటోకాల్‌లకు పూర్తిగా అనుగుణంగా ఉండేలా చూసుకునే నిరంతర ప్రయత్నాలలో భాగంగా సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.శరీర భద్రతా జీనును ఉపయోగించడం యొక్క ప్రాముఖ్యత, సురక్షితమైన రెస్క్యూ పద్ధతులు, రెస్క్యూ పరికరాలు, సంభావ్య సైట్ ప్రమాదాలను తగ్గించడం పై కార్మికులకు శిక్షణ ఇచ్చారు.ఓ హెచ్ ఎస్ మేనేజర్ గుడివాడ గోపీకష్ణ,పిజిఎంసి బోయ శ్రీధర్ రెడ్డి, ఎల్ అండ్ టి ప్రాజెక్ట్ మేనేజర్ మణికంఠన్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

కిలోకుపైగా గంజాయి స్వాధీనం

ఇద్దరు యువకుల అరెస్టు

ప్రజాశక్తి గుంటూరు జిల్లా ప్రతినిధి

గంజాయి అమ్ముతున్న ఇద్దర్ని అరెస్టు చేసి వారి వద్ద 1.160 కేజీల గంజాయిని పాత గుంటూరు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు వివరాలను తూర్పు డిఎస్పి అబ్దుల్ అజీజ్ సోమవారం వెల్లడించారు. పాత గుంటూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని కాకాని రోడ్ వద్ద,సిమ్స్ కళాశాల ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో గంజాయి అమ్ముతున్నారనే సమాచారంతో సిఐ వెంకట ప్రసాద్ ఆకస్మికంగా దాడి చేశారు. పాత గుంటూరు యాదవ బజార్‌కు చెందిన మహంఖాళీ శివ మణికంఠ, బి.బద్రీ నారాయణను అరెస్టు చేసి వారి వద్ద గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ప్రకాశం జిల్లాలోని మార్టూరు క్వారీ వద్ద ఉంటున్న ఒడిశాకు చెందిన మంగల్ పాండే నుండి గంజాయి కొనుగోలు చేసి, గుంటూరులో ఎక్కువ ధరకు విక్రయిస్తున్నట్లు విచారణలో వెల్లడైందన్నారు.

స్పా సెంటర్‌పై పోలీసులు దాడి

ప్రజాశక్తి - తెనాలి

పట్టణంలో ఓ స్పా సెంటర్ పై పోలీసులు ఆకస్మిక దాడి చేశారు. తెనాలి, గుంటూరు రోడ్డులో సుల్తానాబాద్ ప్రాంతంలో ఉన్న ఒక స్పా సెంటర్లో స్పా ముసుగులో వ్యభిచారం జరుగుతుందన్న సమాచారంతో త్రీటౌన్ సీఐ ఎస్. సాంబశివరావు, సిబ్బంది సోమవారం దాడులు నిర్వహించారు. ఓ మహిళ, ఓ వ్యక్తి, మేనేజర్, స్పా నిర్వహకులను అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించి విచారణ చేస్తున్నారు.

రక్షించబోయి గల్లంతు

సాగర్ కుడి కాల్వలో జారిపడిన యువతి మృతి, యువకుడు గల్లంతు

ప్రజాశక్తి - మాచర్ల

ప్రమాద వశాత్తు పడిపోయిన యువతిని రక్షించబోయిన యువకుడు సాగర్ కెనాల్‌లో గల్లంతయ్యాడు. ఈప్రమాదంలో యువతి మృతి చెందింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మృతురాలు మాచర్ల పట్టణానికి చెందిన పవన్ కుమార్ భార్య ధరణికోట శ్రీలక్ష్మి(25) అని, యువకుడు వీర్ల గోవర్ధన్ (22) మాచర్ల పట్టణంలో 23వ వార్డుకు చెందిన వాడని తెలిపారు. శ్రీలక్ష్మి గత నాలుగు సంవత్సరాలుగా భర్త నుండి విడిపోయి తల్లిదండ్రులతో నివసిస్తుండేది. ఈమెకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. శ్రీలక్ష్మి తండ్రి మద్యం తాగి కాల్వమీద పడిపోయాడని సమాచారంతో శ్రీలక్ష్మి తండ్రిని తీసుకురావడానికి కాల్వ దగ్గరకు వెళ్లింది. ఈక్రమంలో కాల్వ మెట్ల వద్ద కాళ్లు, చేతులు కడుక్కుంటుండగా జారి కాల్వలో పడిపోయింది. ఆమెను రక్షించేందుకు యువకుడు గోవర్ధన్ కాల్వలోకి దూకగా, ఆ ప్రయత్నంలో గల్లంతయ్యాడు. మహిళ సుమారు 400 మీటర్లు ప్రవాహంలో కొట్టుకుపోయి బయటకు తీసే సమయానికి మృతి చెందినట్లు తెలిసింది. ఇద్దరి కుటుంబ సభ్యులు కేసు వద్దని పేర్కొన్నారు. మృతురాలిభౌతిక కాయాన్ని ఆమె తల్లిదండ్రులు ఇంటికి తీసుకెళ్లగా, యువకుడి కోసం గాలింపు కొనసాగుతోంది.

మద్యం కేసులో ఇద్దరు బైండోవర్

ప్రజాశక్తి-ఈపూరు : ఈపూరు ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఈపూరు మండలంలో అక్రమంగా మద్యం కలిగిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ డి వెంకటేశ్వర్లు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండ్రముట్ల గ్రామానికి చెందిన ఒకరిని, అంగలూరు గ్రామానికి చెందిన ఒకరిని స్థానిక తహసిల్దార్ ఎ నళిని ముందు బైండోవర్ చేసినట్లు ఆయన తెలిపారు. నవంబర్ నెలలో స్టేషన్ పరిధిలో అక్రమంగా మద్యం కలిగిన 21 మందిని బైండోవర్ చేశామన్నారు.

అయిదుగురిపై కేసు నమోదు

ప్రజాశక్తి-ఈపూరు

వాహనాల తనిఖీలలో భాగంగా మద్యం తాగి వాహనం నడిపిన ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కె వేణుగోపాల్ తెలిపారు.వారిని వినుకొండ కోర్టులో హాజరు పరచగా రూ.52,500 జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపారు.

జంట హత్యల కేసులో లొంగిపోయిన పిన్నెల్లి వెంకటరెడ్డి

ప్రజాశక్తి - దుర్గి

గుండ్లపాడు జంట హత్యల కేసులో పరారీలో ఉన్న నిందితుడు, కండ్లకుంట సర్పంచ్ పిన్నెల్లి వెంకటరెడ్డి సోమవారం మాచర్ల కోర్టులో లొంగిపోయారు. ఈ మేరకు పోలీసులు కోర్టు పరిసరాల్లో భారీగా మోహరించారు. న్యాయమూర్తి రిమాండ్ విధించడంతో నిందితుడిని గుంటూరు సబ్ జైలుకు తరలించారు.

IN THE COURT OF THE PRL.CIVIL JUDGE(JUNIOR DIVISION) NARASARAOPET
OS 167/2023

Canara Bank Erst While Syndicate Bank Narasaraopet Branch Rep.by the Senior Manager of their Narasaraopet II Branch ...Plaintiff
V/s
Nandigam Anitha and others ...Defendants

TO
(D2) Nandigam Venkata Rao, S/o Venkateswarlu, D.No. 7-1-59/29A, Kakatiya Nagar, Ravipadi Road, Narasaraopet
(D3) Shaik Fareed, S/o. Meera Saheb, D.No.12-13-1/B, 60 Feet Road, Prakash Nagar, Narasaraopet.

పై నెంబర్ దావాలో శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం మీకు ఎన్నిసార్లు దావా నోటీసులు పంపించినను మీరు తీసుకోనందున ఈ పేపర్ పబ్లికేషన్ దావా నోటీసు ద్వారా ది.22-12-2025 తేదిన ఉదయం 10-30 గం॥లో పై కోర్టు వారి ఎదుట మీరు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొగలరు. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

వాయిదా తేది:22-12-2025

నరసరావుపేట,
తేది:2-12-2025

N.Lakshmi Narayana,
Advocate for Palintiff, Narasaraopet

దావా సమను
మహారాజశ్రీ సత్తెనపల్లి 1వ అదనపు సివిల్ జడ్జి-జూనియర్ డివిజన్ వారి కోర్టులో
ఓ.యస్.నెం.690/2021

బిట్వీన్:
బత్తుల సుబ్బారావు ...వాది
అండ్
బత్తుల తిరుపతమ్మ మరియు 8 మంది ...ప్రతివాదులు

టు
4వ ప్రతివాది: బత్తుల వాణి, భర్త. శ్రీను, తండ్రి. బత్తుల కోటేశ్వరరావు, హిందువు, వయస్సు 40 సంవత్సరాలు, గృహిణి, కాకాని గ్రామం, కాకాని మండలం, గుంటూరు జిల్లా.

పై వారికి ఇందుమూలముగా తెలియ జేయునది ఏమనగా మీ వగైరాల పై వాది దావా షెడ్యూలాస్థికి సంబంధించి భాగపంపిణీలు కోరుతూ కోర్టులో దావా చేయగా దావాలో మీ నోటీసు నిమిత్తం ది. 09-12-2025వ తేదికి వాయిదా అయి ఉన్నది. కనుక వాయిదా రోజు ఉదయం గం.10-30 ని॥లకు మీరు స్వయంగా గాని, ప్లీడర్ గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయి ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల మీ పరోక్షమందు దావా తీర్మానము జరిగి భాగ పంపిణీలు చేయబడునని తెలుసుకోగలరు.

వాయిదా ది.09-12-2025
(కోర్టు వారి అనుమతితో)

స్థలం: సత్తెనపల్లి,
తేది: 01-12-2025

డి.బాపయ్య చౌదరి,
వాది తరుపు అడ్వకేట్,

గ్రంథాలయానికి కంప్యూటర్లు, స్మార్ట్ టీవీ బహూకరణ

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక నెహ్రూ రోడ్డులోని శాఖా గ్రంథాలయానికి కర్ణాటకకు చెందిన శిక్షణ ఫౌండేషన్ బృందం డెల్ కంపెనీ సహకారంతో రెండు కంప్యూటర్లు, స్మార్ట్ టీవీ, మొబైల్ ఫోనును గ్రంథాలయం సిబ్బంది ఎస్. లావణ్య సుదకు సోమవారం అందించారు. గ్రంథాలయ కమిటీ సెక్రటరీ డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు కంప్యూటర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా శిక్షణ ఫౌండేషన్ డిస్టిక్ మాస్టర్ ట్రైనర్ బుజ్జిబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ఆరు జిల్లాలలో 200 లైబ్రరీలకు కంప్యూటర్లు, స్మార్ట్ టీవీ, మొబైల్ అందించినట్లు చెప్పారు. శిక్షణ డిజిటల్ యాప్ ద్వారా కొంత సాంకేతిక పరిజ్ఞానాన్ని పొందవచ్చునని చెప్పారు. కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంచుకునేందుకు, ఆన్లైన్ తరగతులు సద్వినియోగం చేసుకునేందుకు ఉపయోగమన్నారు. శిక్షణ ఫౌండేషన్‌కు గ్రంథాలయ బృందం కృతజ్ఞతలు తెలిపింది. కార్యక్రమంలో కె పూర్ణచంద్రరావు, పలువురు పాఠకులు పాల్గొన్నారు.

TENALI MUNICIPALITY

E-procurement Recall & Short Tender notice

E-procurement Recall & Short tender NIT No. 14 & 13/2025-26/ General Funds Online tenders are hereby invited from the contractors/ contracting agencies for No. of tender Works:04 for Estimate amount of Rs. 18.25Lakhs. The tender document is available for download from 02-12-2025 (11.30am) onwards and last date for bid submission for tender is on 09-12-2025 (02.30pm), Further details can be seen at 'e'procurement market Place i.e.,"www.ap procurement. gov.in".

Sd/- COMMISSIONER
TENALI MUNICIPALITY

పెంచలయ్యను హత్య చేసిన గంజాయి ముఠాను కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సమాజ శ్రేయస్సు కోసం పాటుపడే ప్రజా కళాకారుడు, సిపిఎం నాయకుడు పెంచలయ్యను అత్యంత కిరాతకంగా హత్య చేసిన గంజాయి ముఠాను కఠినంగా శిక్షించాలని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.ఆంజనేయులు నాయక్, ఏపూరి గోపాలరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం నరసరావుపేటలోని వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద సిపిఎం శ్రేణుల నిరసనలో వారు మాట్లాడుతూ నెల్లూరు రూరల్ పరిధి ఆర్టీసీ కాలనీలో గంజాయి, మత్తు పదార్థాలు విక్రయిస్తున్న సంఘ విద్రోహ శక్తులకు అడ్డుగా పెంచలయ్య నిలిచారన్నారు. గంజాయి, డ్రగ్స్ వినియోగంతో యువత భవిష్యత్తు అంధకారమవుతోందంటూ తన పాటలతో యువతను చైతన్యపరిచడాన్ని ఓర్వలేక గంజాయి మాఫియా హత్యకు పాల్పడిందన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా పెద్దల అండదండలతో గంజాయి సామ్రాజ్యం నడిపిస్తున్న మహిళే పెంచలయ్య హత్యకు ప్రణాళిక రూపొందించిందని, ఆమె అనుచరులపైనా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెంచలయ్య కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం, ప్రభుత్వ ఉద్యోగం, ఐదెకరాల వ్యవసాయ భూమి ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. గంజాయి మాఫియాపై ఉక్కుపాదం మోపి భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం, పోలీసులు కఠినంగా వ్యవహరించాలని అన్నారు. నిరసనలో సిపిఎం నాయకులు డి.శివకుమారి, టి.పెద్దిరాజు, సిలార్ మసూద్, సయ్యద్ రబ్బానీ, కె.నాగేశ్వరరావు, పి.ఇజ్రాయిల్, షేక్.ఖతీప్ జానీ మస్తాన్, సుభాష్ చంద్రబోస్, ఖాసీం, జెఎసి నాయకులు షేక్ జిలానీ మాలిక్ పాల్గొన్నారు.

5న మెగా పేరెంట్-టీచర్స్ మీటింగ్ : కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఈ నెల 5వ తేదీన 1 వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో పేరెంట్ టీచర్ మీటింగ్ 3.0ను నిర్వహించనున్నట్లు పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల పిలుపునిచ్చారు. జిల్లాలో 1521 పాఠశాలలు, 9 ప్రభుత్వ, ఎయిడెడ్ కళాశాలల్లో 144672 లక్షల మంది ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో, జూనియర్ కళాశాలలో చదువుతున్నారని, 5న నిర్వహించే సమావేశాల్లో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, దాతలు, పూర్వ విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్‌పర్సన్, సభ్యులు, అధికారులు పాల్గొంటారని చెప్పారు. అకడమిక్ అభివృద్ధి, విద్యార్థులు నేర్చుకున్న అంశాలు, ప్రోగ్రెస్ కార్డ్/మార్కులు, పాఠశాలలో అభివృద్ధి కార్యక్రమాలపై చర్చిస్తామని తెలిపారు. ఈ సందర్భంగానే అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేస్తారన్నారు. ప్రజాప్రతినిధులు ఒక్కొక్క స్కూల్‌కు హాజరు కావాలని, అందుకు సంబంధించిన మ్యాపింగ్ కూడా జరుగుతుందని అన్నారు. పదో తరగతి విద్యార్థుల నూరుశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఈ సమావేశాల విజయవంతానికి ఎంఇఓలు, ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు.

ఆరోగ్య సంరక్షణకు పాటుపడుతున్న కార్మికులకు అందని జీతాలు

ప్రజాశక్తి - అమరావతి

నిత్యం వేలాది మంది సందర్శకులు వచ్చే అమరావతిలో పారిశుధ్య పనులు చేస్తూ ప్రజల ఆరోగ్య సంరక్షణకు పాటుపడుతున్న పంచాయతీ కార్మికులకు జీతాలు మాత్రం సరిగా రావడం లేదని సిఐటియు పల్నాడు జిల్లా నాయకులు జి.రవిబాబు, బి.సూరిబాబు అన్నారు. సోమవారం నిర్వహించిన పంచాయతీ కార్మికుల సమావేశంలో వారు మాట్లాడుతూ కార్మికులకు ప్రతినెలా జీతం ఇవ్వడంతోపాటు రక్షణ పరికరాలు సబ్బులు, గ్లౌజులు, మాస్కులు, చెప్పులు, యూనిఫాం, డెటాల్ ఇవ్వాలని కోరారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలన్నారు. ఈ సందర్భంగా 9 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కె.రాంబాబు, ఉపాధ్యక్షులుగా ఎస్.లక్ష్మి, కార్యదర్శిగా జి.సతీష్, సహాయ కార్యదర్శి ఎం.రత్తయ్య, కోశాధికారి కె.ఆదినారాయణ ఎన్నికయ్యారు.

గర్భిణులను సురక్షిత ప్రాంతాల్లో ఉంచాలి

ప్రజాశక్తి - యడ్లపాడు

స్థానిక పిహెచ్‌సిని పల్నాడు జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ బి.రవి సోమవారం తనిఖీ చేశారు. దిత్వా తుపాను నేపథ్యంలో గర్భిణులకు సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, జ్వరాలు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఆరోగ్య రికార్డుల ఆన్‌లైన్‌పై వివరాలు అడిగారు. నూతనంగా నిర్మిస్తున్న ప్రజారోగ్య విభాగ భవన పనులను పరిశీలించారు. వినికిడి లోపం ఉన్న వారి

వివరాలు సేకరించి వారిని ప్రత్తిపాటి గార్డెన్‌లో జరిగే క్యాంపు వద్దకు తీసుకురావాలని, ఈనెల 21న పల్స్ పోలియో జయప్రదానికి ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆదేశించారు. పిహెచ్‌సి వైద్యులు పి.భరద్వాజ, సూపర్‌వైజర్ వి.రాజశేఖర్ పాల్గొన్నారు.

మహేష్‌రెడ్డి అవినీతిపై సిబిఐ, ఈడితో విచారణ చేయిస్తాం

- పిన్నెల్లి రామకృష్ణారెడ్డి రూ.2 వేల కోట్లు, మహేష్‌రెడ్డి రూ.వెయ్యి కోట్లు కాజేశారు
- ఇవిఎం పగలగొట్టినందుకే పిన్నెల్లి అరెస్టు : మాచర్ల ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని తాను అరెస్టు చేయించలేదని, ఇవిఎం పగలగొట్టడంతో ఎన్నికల కమిషన్ అరెస్టు చేయించిందని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. అయితే వైసిపి జిల్లా అధ్యక్షునిగా ఉన్నందున నరసరావుపేట నియోజకవర్గంలో టిక్కెట్ కోసం ఆయన్ను కాసు మహేష్‌రెడ్డి వెనకేసుకొస్తున్నారని ఎద్దేవ చేశారు. నరసరావుపేటలోని టిడిపి జిల్లా కార్యాలయంలో సోమవారం ఆయన నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబుతో కలిసి విలేకర్లతో మాట్లాడారు. మాచర్ల నియోజకవర్గంలో కాంగ్రెస్, వైసిపి అధికారంలో ఉన్న గత 20 ఏళ్లలో జరగని అభివృద్ధి ఈ 20 నెలల్లో జరిగిందని, దీనిపై తాను బహిరంగ చర్చకు సిద్ధమని అన్నారు. పేద, బడుగు బలహీన వర్గాల ప్రజల చదువు కోసం రూపాయిన్నరకు నరసరావుపేట నడిబొడ్డున 23 ఎకరాలను ఎస్ఆర్‌బిఆర్ కళాశాలకు 1972లో ప్రభుత్వం కేటాయిస్తే ఆ భూముల్లో కొంత భాగాన్ని కాసు మహేష్‌రెడ్డి ఆక్రమించారని, గురజాలలో మైనింగ్, అక్రమ వసూళ్లతో పోగేసుకున్న డబ్బుతో ఫంక్షన్ హాల్, షాపింగ్ మాల్ నిర్మించారని ఆరోపించారు. కాసు కన్వెన్షన్, మెమోరియల్ ట్రస్ట్ పేరుతో సామాజిక దోపిడి, అవినీతిపై సిబిఐ, ఈడి విచారణ వేస్తామన్నారు. వైసిపి హయాంలో పిన్నెల్లి సోదరుల అరాచకాలు, హత్యా రాజకీయాలకు పాల్పడ్డారని, గుండ్లపల్లి జంట హత్యలో పిన్నెల్లి సోదరుల హస్తం ఉందని అన్నారు. పిన్నెల్లి రూ.2 వేల కోట్లు, మహేష్‌రెడ్డి రూ.వెయ్యి కోట్లు కాజేశారని ఆరోపించారు. కాసు కన్వెన్షన్ స్థలం రాఘవమ్మ పేరును తొలగించి జీఓ తెచ్చి డిగ్రీ కళాశాలలో క్రికెట్ అసోసియేషన్ నిధులతో క్రీడా ప్రాంగణం నిర్మించారన్నారు. ఓడిపోతే రాజకీయాల నుండి తప్పుకుంటామని నాడు పిన్నెల్లి, కాసు సవాలు విసిరారని గుర్తు చేశారు. కూటమి అధికారంలోకి వచ్చాక పల్నాడు ప్రశాంతంగా ఉందన్నారు.

7న ఎస్ఎఫ్ఐ పల్నాడు జిల్లా మహాసభ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

విద్యార్థుల పక్షాన నిరంతరం పోరాడుతున్న భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) 4వ జిల్లా మహాసభ ఈనెల 7న నరసరావుపేటలో నిర్వహించనున్నట్లు ఎస్ఎఫ్ఐ పల్నాడు జిల్లా కన్వీనర్ కె.సాయికుమార్ తెలిపారు. ఈ మేరకు కరపత్రాన్ని నరసరావుపేటలోని యుటిఎఫ్ కార్యాలయంలో యుటిఎఫ్ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.మోహనరావు సోమవారం ఆవిష్కరించి మాట్లాడారు. దేశం కోసం ఎటువంటి త్యాగానికైనా వెనుకాడని ఎందరో నాయకులను ఎస్ఎఫ్ఐ అందించిందని గుర్తు చేశారు. సాయికుమార్ మాట్లాడుతూ ప్రైవేటు విద్యా రంగంపై ప్రభుత్వ పర్యవేక్షణ కొరవడడంతో ప్రైవేటు, కార్పొరేట్ విద్యాస్థలు ఇష్టారీతిన ఫీజులు వసూలు చేస్తున్నాయని, పదో తరగతి పరీక్షల ఫీజు రూ.125 కాగా రూ.500 నుండి రూ.వెయ్యి వరకూ యామాన్యాలు తీసుకుంటున్నాయని చెప్పారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తూ పేదలకు చదువును దూరం చేస్తున్నాయన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలని, సంక్షేమ హాస్టళ్లలో సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యారంగం పరిరక్షణతోపాటు సమస్యల పరిష్కారం కోసం పోరాట కార్యాచరణ కోసం జరిగే ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కన్వీనర్ కె.నమిత, నాయకులు రోహిత్, సంతోష్, కుమార్ పాల్గొన్నారు.

ఉద్యోగం ఇప్పిస్తామని రూ.50 లక్షల మోసం!

ప్రజాశక్తి - నరసరావుపేట

పట్టణంలోని పల్నాడు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 94 ఫిర్యాదులు అందాయి. తన కుమార్తెకు ఉద్యోగం ఇపిస్తామని నమ్మించి నాదెండ్ల మండలం తూబాడుకు చెందిన దంపతులు విడదల వారీగా రూ.50 లక్షలు తీసుకుని మోసం చేశారని రొంపిచర్ల మండలం గోగులపాడు గ్రామానికి చెందిన వ్యక్తి ఫిర్యాదు చేశాడు. తన బాగోగులు చూసుకుంటానని నమ్మించిన మనవరాలు కొంతకాలం చూసుకుని తన వద్ద 8 సవర్ల బంగారం తీసుకుని గెంటేసిందని వినుకొండ మండలం కొప్పుకొండ గ్రామానికి చెందిన వృద్ధురాలు ఫిర్యాదు చేశారు. తనను అత్తమమామలు కొట్టి ఇంట్లోకి రానివ్వడం లేదని నరసరావుపేట పట్టణం రామిరెడ్డిపేటకు చెందిన మహిళ.. ప్రకాశం జిల్లా, దర్శి మండలం, శివరాజానగరకు చెందిన వారిపై ఫిర్యాదు చేశారు. తన భర్త ఆర్మీలో పని చేస్తూ రెండేళ్ల కిందట చనిపోయారని ఫిర్యాదులో పేర్కొన్నారు. బిఇడి చేసిన తన కుమార్తెకు టీచర్ ఉద్యోగం ఇప్పిస్తానని గురజాలకు చెందిన ఎల్ఐసి ఏజెంట్ రూ.5 లక్షలు తీసుకుని మోసం చేశాడని గురజాలకు చెందిన వ్యక్తి ఫిర్యాదు చేశాడు. ప్రేమ, పెళ్లి పేరుతో గర్భవతిని చేసిన యువకుడు ఇప్పుడు పెళ్లి చేసుకోకుండా బెదిరిస్తున్నట్లు మాచర్ల పట్టణానికి చెందిన యువతి ఫిర్యాదు చేశారు. ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు వాటి పరిష్కారానికి సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు.

లేబర్ కోడ్‌ల రద్దు కోసం ర్యాలీ

ప్రజాశక్తి - మాచర్ల



కార్పొరేట్ శక్తులకు కొమ్ముగాస్తూ కార్మికులకు నష్టం చేకూర్చేలా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో పట్టణంలో సోమవారం నిరసన ర్యాలీ చేపట్టారు. సిపిఐ కార్యాలయం నుండి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ సాగింది. సాయికృష్ణ హోటల్ ప్రాంతంలో కార్మికులతో మానవహారం అనంతరం తహశీల్దార్ బి.కిరణ్‌కుమార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ మాచర్ల ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాసరెడ్డి, సిపిఎం నాయకులు బి.మహేష్, ఎంసిపిఐ నాయకులు అబ్రహం లింకన్, ఎంసిపిఐయు నాయకులు ఎం.నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎంతోమంది కార్మికుల ప్రాణ త్యాగాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దు చేయడం దుర్మార్గమన్నారు. 8 గంటల పని దినం చట్టాన్ని రద్దుచేసి 12 గంటలు చేసిందని మండిపడ్డారు. సమాన పనికి సమాన వేతనంతో పాటు కార్మికులకు నెలకు రు.21వేలు జీవితంగా ఇవ్వాలని, మున్సిపల్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగస్తులను వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎం.బాబురావు, కె.రమణ, బి.మల్లయ్య, కె.బ్రహ్మం, కిరణ్, చినఏసోబు, మంగయ్య, లక్ష్మయ్య, రాము, రంగస్వామి పాల్గొన్నారు.

ప్లకార్డులు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

ఎయిడ్స్‌పై సెయింట్ ఆన్స్‌లో అవగాహన

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక గోరంట్లలోని సెయింట్ ఆన్స్ మహిళా కాలేజిలో ఎయిడ్స్ డేను పురస్కరించుకొని ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి, మైక్రోబయాలజీ విభాగం వారు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎయిడ్స్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరిష్కారాలు, వైరస్ వ్యాప్తి గురించి రంగోలి, ర్యాలీ, ప్లకార్డ్స్ ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి యూనిట్ ఆఫీసర్లు ఐ.ఆదిలక్ష్మి, కె.సుస్మిత, ఫిజికల్ డైరెక్టర్ జి.బాలశౌరెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ పేరు పెడితే సరిపోతుందా..

ప్రజాశక్తి-గుంటూరు

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు తదితరులు

ఇటీవల రాష్ట్రమంత్రివర్గం సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాల్లో పీపీపీ విధానంలో నిర్మించి, నిర్వహించిన వైద్య కళాశాలకు ప్రభుత్వ ఆసుపత్రి అనే పేరు పెట్టాలని నిర్ణయించడం మసిపూసి మారేడు కాయ చేయడం లాంటిదేనని ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం జనచైతన్య వేదిక హాలులో నిర్వహించిన మీడియా సమావేశంలో డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు, కో - కన్వీనర్లు మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, టి. ధనుంజయ రెడ్డి పాల్గొన్నారు. ఆలా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాలలైతే ఉద్యోగ నియమకాలలో రిజర్వేషన్లు అమలు చేయాలని, యుజీ సీట్లలో 15 శాతం, పీజీ సీట్లలో 50 శాతం ఆలిండియా కోటాకు కేటాయించాలని, రోగులకు పూర్తిగా ఉచిత వైద్యం అందించాలని, కానీ పీపీపీ విధానంలో నిర్మించ తలపెట్టిన వైద్య కళాశాలల్లో ఈనిబంధలన్నీ అమలు చేస్తారా లేదా అని స్పష్టం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అంతేకాకుండా గత ప్రభుత్వం నిర్మించి ప్రారంభించిన 5 వైద్య కళాశాలల్లో ఈ సంవత్సరం నేషనల్ మెడికల్ కమిషన్ అనుమతించిన 60 పీజీ సీట్ల వివరాలు పీజీ సీట్ మాట్రిక్స్‌లో పొందు పరచకపోవడం ప్రభుత్వమే పీజీ సీట్లను అమ్మాలని చూస్తుందనే అనుమానాలను బలపరుస్తుందన్నారు. లక్ష్మణరావు మాట్లాడుతూ పిడుగురాళ్ల ప్రభుత్వ మెడికల్ కళాశాల పూర్తి అయి కూడా తరగతులు నిర్వహించక పోవడంతో 150 మెడికల్ సీట్లను కోల్పోయామన్నారు. వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పిడుగురాళ్ల మెడికల్ కళాశాలను రాబోవు విద్యాసంవత్సరానికి అందుబాటులోకి తేవాలన్నారు. లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ పీపీపీ పేరుతో వైద్య కళాశాలలకు ప్రైవేట్ పరం చేయడాన్ని నిరసిస్తూ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని, క్షేత్రస్థాయికి తీసుకుని వెళ్లి ప్రజాభిప్రాయాన్ని కూడ గడతామన్నారు. సమావేశంలో ఆంధ్రప్రదేశ్ పూర్వ ఫార్మసీ కౌన్సిల్ అధ్యక్షులు అన్నపురెడ్డి విజయభాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

ధర్నాలో మాట్లాడుతున్న పిల్లలమర్రి బాలకృష్ణ

పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేవరకూ పోరాటం

ప్రజాశక్తి మంగళగిరి

ఇళ్ల స్థలం లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేవరకు పోరాటం చేస్తామని సిపిఎం సీనియర్ నాయకులు పిల్లలమర్రి బాలకృష్ణ అన్నారు. సోమవారం మంగళగిరి పట్టణ పరిధిలోని 13వ వార్డు సచివాలయం వద్ద, ఆంజనేయ కాలనీ సచివాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాల కోసం పేదలు ధర్నా చేసి సచివాలయ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు మంత్రి నారా లోకేష్ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే వెంటనే పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తామని చెప్పారని తెలిపారు. చెప్పడమే కాకుండా తాడేపల్లి వద్ద శిలాఫలకాన్ని కూడా మంత్రి లోకేష్ వేయడం జరిగిందని అన్నారు. పేదలకు ఇచ్చిన హామీ మేరకు ఇళ్ల స్థలాలు ఇచ్చే వరకు పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు ఎం చంద్ర రావు, జె శివ, కే వెంకటేశ్వరరావు, పి దుర్గా, డి రామారావు, టి హేమ సుందర్రావు తదితరులు పాల్గొన్నారు.

కెఎల్‌పి స్కూల్లో క్విజ్‌బి, స్పెల్‌బి పోటీలు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక జెకెసి కాలేజి రోడ్డులోని డాక్టర్ కెఎల్‌పి పబ్లిక్ స్కూల్లో ఈనెల 13న రాష్ట్ర స్థాయి క్విజ్ బి, 14 తేదీన జిల్లాస్థాయి స్పెల్‌బి పోటీలు నిర్వహిస్తున్నట్లు పాఠశాల సెక్రెటరీ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ తెలిపారు. సోమవారం పోటీలకు సంబంధించిన కరపత్రాలను సెక్రెటరీ విడుదల చేశారు. పోటీల్లో గెలుపొందిన వారికి నగదు పురస్కారం ఉంటుందన్నారు. ఈ పోటీలకు 8, 9, 10వ తరగతి విద్యార్థులు మాత్రమే అర్హులని, ప్రతి పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థులు మాత్రమే పాల్గొనాలని తెలిపారు. క్విజ్‌లో కరెంట్ అఫైర్స్, బుక్స్ అండ్ ఆథర్స్, అవార్డ్స్, రివార్డ్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ, స్పోర్ట్స్ అండ్ గేమ్స్, నేషనల్ ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్స్, విజువల్ రౌండ్, రాపిడ్ రౌండ్ ఉంటాయన్నారు. అలాగే స్పెల్‌బి పోటీల్లో మొదటి రౌండ్ పవర్ స్పెల్, రెండో రౌండ్ పిక్షనరీ స్పెల్లింగ్, మూడవ రౌండ్ రాపిడ్ రౌండ్ ఉంటుందన్నారు. పోటీల్లో పాల్గొనే వారందరికీ అల్పాహారం, భోజన వసతి కల్పించినట్లు చెప్పారు. అదనపు వివరాలకు 9948227362, 99668 20081, 92471 93725 నంబర్లలో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి.రత్తయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతులందరికీ ఒకేచోట రిటర్నబుల్ ప్లాట్లు

మలివిడత సమీకరణపై ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రవీణ్

రాజధాని విస్తరణలో భాగంగా మలివిడత భూ సమీకరణపై రైతులతో మరో సారి చర్చించేందుకు పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్య ప్రవీణ్ సోమవారం అమరావతి మండలం పెద మద్దూరులో గ్రామసభ నిర్వహించారు. అమరావతి మండలంలో నాలుగు గ్రామాల్లో మలి విడత సమీకరణ జరుగుతుందని, భూములు ఇచ్చిన రైతులందరికి ఒకే గ్రామంలో రిటర్నబుల్ ప్లాట్లు ఇచ్చేలా ఏర్పాటు చేస్తామని ఆయన రైతులకు హామీ ఇచ్చారు. అలాగే కుటుంబ సభ్యులల్లో వారుసులకు ప్లాట్లు ఇచ్చే విషయంలో కూడా అధికారులతో చర్చిస్తామన్నారు. భూ యజమాని ఎవరికి ఇవ్వమంటే వారికే ఇస్తామని తెలిపారు. మండలంలో ముంపు సమస్య ఎక్కువగా ఉన్నందున ముంపు ప్రభావం లేని ప్రాంతాల్లోనే రిటర్నబుల్‌ప్లాట్లు ఇవ్వాలని రైతులు కోరారు. పొలాల్లో లక్షలు ఖర్చుపెట్టి నీటి పైపు లైన్లు వేసుకున్నామని ఇందుకు పరిహారం ఇవ్వాలన్నారు. అలాగే భూములపై ఉన్న రుణాలు మాఫీ చేయాలన్నారు. ఈ అంశాలపై ప్రభుత్వంతో చర్చిస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. యువత వ్యవసాయంలోకి రావడం లేదని, తాము వ్యవసాయం చేయలేకపోతున్నామని తమ భూములు రాజధానికి తీసుకుని గతంలో కన్నా మెరుగైన ప్యాకేజి ఇవ్వాలని పలువురు రైతులు కోరారు. రిటర్నబుల్ ప్లాట్లు ఇచ్చే ప్యాకేజి, కౌలు మొత్తం పెంచాలన్నారు. తొలి విడత సమీకరణలో భూములు ఇచ్చిన వారికి 10 ఏళ్లుగా అభివృద్ధి చేసిన రిటర్నబుల్ ప్లాట్లు భౌతికంగా ఇవ్వలేదని ఇలా కాకుండా తమకు వెంటనే ఇవ్వాలని మరికొంత మందిరైతులు కోరారు. ఆయా అంశాలపై మంత్రులతో మాట్లాడతానని ఆయన రైతులకు వివరించారు.

పోస్టర్ ఆవిష్కరణలో నిర్వాహకులు

బొల్లిమంత ఫౌండేషన్ ఆధ్వర్యంలో 6,7 తేదీల్లో

తెలుగు సాహితీ సాంస్కృతిక మహోత్సవాలు

హాస్యనటులు బ్రహ్మనందంకు జీవిత సాఫల్య పురస్కారం

ప్రజాశక్తి తెనాలి

పట్టణానికి చెందిన బొల్లి ముంత శివరామకృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 6, 7 తేదీలలో తెలుగు సాహితీ తెలుగు సాహితి సాంస్కృతిక మహోత్సవాలు నిర్వహిస్తు న్నట్లు బొల్లిముంత కృష్ణ వెల్లడించారు. స్థానిక రామకృష్ణ కవి కళాక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి సమితి సౌజన్యంతో నిర్వహించే కార్యక్రమం వివరాలను సోమవారం వెల్లడించారు. ఈనెల 7న సాయంత్రం 6 గంటలకు ప్రముఖ సినీ హాస్యనటుడు బ్రహ్మనందం కు బొల్లిముంత శివరామకృష్ణ జాతీయ స్థాయి జీవిత సాఫల్య పురస్కారాన్ని, అలాగే రూ. లక్ష నగదును బహూకరించనున్నట్లు చెప్పారు. అలాగే అంతర్జాతీయ రంగస్థలం నటులు గుమ్మడి గోపాలకృష్ణకు విశిష్ట రంగస్థల కళా పురస్కారంతోపాటు రూ 25వేలు నగదును, ప్రజా సాహితి పత్రిక సంపాదకులు కొత్తపల్లి రవిబాబుకు బొల్లి ముంత శివరామకృష్ణ విశిష్ట సాహితీ పురస్కారాన్ని అందించి రూ.25 వేలు నగదు పురస్కారంతో సత్కరించ నున్నట్లు చెప్పారు. అలాగే 6న ఉదయం 10 గంటలకు 'తెలుగు భాష-సాహిత్యం-వికాసం' అంశంపై కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత పాపినేని శివశంకర్, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ నారి శెట్టి వెంకట కృష్ణారావు, అంతరిక్ష శాస్త్రవేత్త డాక్టర్ చందు సాంబశివరావు ప్రసంగిస్తారని తెలిపారు. అనంతరం ఉభయ రాష్ట్రాల కవులతో కవిసమ్మేళనం, నంది పురస్కార గ్రహీత ఎం సైదారావుచే జుగల్ బందీ సంగీత కచేరి, విజయవాడ పాలపర్తి శ్యామలానంద ప్రసాద్ బృందం భువన విజయం సాహితీ రూపకాన్ని ప్రదర్శినిస్తుందని తెలిపారు. కార్యక్రమం వివరాల కరపత్రాన్ని ఆవిష్కరిం చారు. కార్యక్రమంలో చందు సుబ్బారావు, డాక్టర్ చందు సాంబశివరావు, డాక్టర్ ఎ కష్ణ సందీప్, వైష్ణవి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పాటిబండ్ల శ్రీనివాసరావు, ప్రియదర్శిని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చింతల శ్రీనివాసరావు, కనపర్తి బెన్హర్, కె రత్నాకర్, టి శివ శంకరరావు, పాల్గొన్నారు.

గాదె సుబ్బారెడ్డికి కళా నివాళి

ప్రజాశక్తి-విజయవాడ

ప్రజానాట్యమండలి సీనియర్ నాయకులు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్బారెడ్డి ప్రథమ వర్ధంతి నగరంలోని ఎంబి విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా 'గాదె సుబ్బారెడ్డి - కళానివాళి - ఆట పాట మాట' కార్యక్రమం ఆద్యంతం ఉత్తేజపూరితంగా సాగింది. ప్రజానాట్యమండలి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యాన జరిగిన ఈ కార్యక్రమంలో నటుడిగా, దర్శకుడిగా, రచయితగా, మంచి- ఆర్గనైజర్‌గా పిఎన్ఎంకు సుబ్బారెడ్డి చేసిన బహుముఖ సేవలను నాయకులు ప్రస్తుతించారు. రాష్ట్రంలో పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజానాట్యమండలి దళాలు ఉద్యమ స్ఫూర్తితో ప్రదర్శించిన కళారూపాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. 32 రకాల కళారూపాలతో.. చిన్నారుల నుంచి వద్ధుల వరకూ సుబ్బారెడ్డికి ఘనంగా నివాళులు అర్పించారు. దొంగ బాబాల భాగోతాన్ని గుట్టురట్టు చేస్తూ హాస్యనాటికను ఎంతో హాస్యపూరితంగా కర్నూల్ టీమ్ ప్రదర్శించింది. భగత్‌సింగ్ ఏకపాత్రాభినయాన్ని బికెఎన్ఎస్ ప్రసాద్ (విటిపిఎస్), అలాగే వడ్డమూడి నాగేశ్వరరావు రచన చేసిన "పల్లెలో పనివాడ" పాటకు కృష్ణాజిల్లా టీమ్ అద్భుతంగా నృత్యం చేసింది. ప్రజానాట్య మండలి కళాకారులు ఎంతో ఉత్తేజకరమైన పాటలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో పిఎన్ఎం ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి.వి.రంగారెడ్డి, అప్పన్న, సీనియర్ గాయకులు ఎ.జగన్, హనీఫ్, తులసీరాణి, కృష్ణాజిల్లా అధ్యక్షులు కొండలు తదితరులు పాల్గొన్నారు.

ఐ.తిరుపతమ్మ, పి.మౌనిక, షేక్ నసీమా, డి అమూల్య

బాస్కెట్ బాల్ జట్టుకు ధనలక్ష్మి వ్యాయామ కళాశాల విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని ఎ.ముప్పాళ్ళ ధనలక్ష్మి వ్యాయామ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళల బాస్కెట్ బాల్ పోటీలలో ధనలక్ష్మి వ్యాయామ కళాశాలకు చెందిన విద్యార్థినిలు ఐ.తిరుపతమ్మ, పి.మౌనిక, షేక్ నసీమా, డి.అమూల్య ప్రతిభ కనబరిచి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం జట్టుకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చుండు వెంకటరావు సోమవారం తెలిపారు. ఎంపికైన వారు ఈనెల 29 నుండి క్రైస్ట్ యూనివర్సిటీ బెంగళూరులో జరిగే దక్షిణ మండల అంతర్ విశ్వవిద్యాలయ పోటీలలో పాల్గంటారని ఆయన తెలిపారు. విద్యార్థినులను కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ మేదరమెట్ల రామ శేషగిరిరావు, అధ్యాపకులు ఆర్.బలరాంనాయక్, సిహెచ్.అరవింద్, ఎం.దాసు, ఎ.సాయి ప్రసాద్ అభినందించారు.

నిబంధనలు పాటించకపోతే కేసు

ప్రజాశక్తి - దుర్గి

నిబంధనలు పాటించకపోతే కేసులు నమోదు చేసి జరిమానా విధిస్తామని పట్టణ ఎస్ఐ అనంత కృష్ణ హెచ్చరించారు. మాచర్ల పట్టణంలోని రింగురోడ్డులో ఏఎస్ఐ రమేష్‌తో కలసి ఎస్ఐ అనంతకృష్ణ వాహనాలు తనిఖీ చేశారు. పలువురుపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ అనంతకృష్ణ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్సు కలిగి వుండాలని చెప్పారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలు, డాక్యూమెంట్లు లేని వాహనాలపై కేసులు నమోదు చేస్తామని చెప్పారు. మైనర్లు వాహనాలు నడిపితే పిల్లలతో బాటు తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇస్తామని చెప్పారు.

విద్యార్థులను అభినందిస్తున్న స్కూల్ ఉపాధ్యాయులు

బాలోత్సవంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నవంబర్ 29, 30 తేదీలలో నరసరావుపేట ఎస్.ఎస్.ఎన్ కళాశాలలో పల్నాడు బాలోత్సవం జిల్లా స్థాయి 3వ పిల్లల పండుగ సాంస్కృతిక కార్యక్రమాల పోటీలలో తమ విద్యార్థులు ప్రతిభ చాటారని ఇంటర్నేషనల్ ఢిల్లీ స్కూల్ చైర్మన్ డాక్టర్ నాగోతు ప్రకాశరావు తెలిపారు. నరసరావుపేట మండలంలోని కేసానుపల్లి గ్రామంలో గల స్కూల్‌లో సబ్ జూనియర్స్ స్కిట్ కేటగిరీలో 5వ గ్రేడ్ విద్యార్థులు హవీష్, రేణుక, ఖ్యాతి, పునీత్, పౌష్యశ్రీలు కన్సలేషన్ బహుమతి సాధించగా, తెలుగు పద్యాలు వల్లెవేయడంలో 5వ గ్రేడ్ విద్యార్థిని పౌష్యశ్రీ తృతీయ స్థానం సాధించిందన్నారు. సీనియర్స్ క్లాసికల్ డాన్స్ కేటగిరీలో సాయి బాల, హవీల, జ్యోతి, చేతన సిరి, చైత్ర, ధృతి 3వ బహుమతి, సీనియర్ చేతిరాతలో హన్ఫా, సీనియర్స్ స్కిట్‌లో వందా, హేమంత్, నిష్ణ హెర్షితా, గీతిక, షణ్ముఖ, అఖికేష్, మేఘనా, రిషితా బాయి 4వ బహుమతి, సీనియర్ డిబేట్ లో జ్యోతి, జగదీశ్వర్ లు, జూనియర్ క్విజ్‌లో విష్ణు, శ్రీ రామ్ కార్తికేయ రిషితా బాయి ప్రతిభ చాటిందన్నారు. చిన్నారులను డైరెక్టర్ డాక్టర్ సబిత, ప్రిన్సిపాల్ రేఖా పూలేకర్, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో కె.స్వరూపరాణి

ప్రజాశక్తి, రెంటచింతల

మండల ఎంపీడీవోగా కె. స్వరూపరాణి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈమె నాదెండ్ల మండలం నుంచి పదోన్నతి పొంది బదిలీపై వచ్చారు. ఇప్పటి దాకా ఇక్కడ పనిచేసిన సీహెచ్ శ్రీనివాసరావు నాదెండ్లకు వెళ్లారు.

పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువలేనివి : ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ

ప్రజాశక్తి - వినుకొండ

పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువలేనివని ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు అన్నారు. శివశక్తి లీల అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ కార్యక్రమం సోమవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో చేపట్టారు. ముఖ్యఅతిథిగా చీఫ్ విప్ జీవి ఆంజనేయులు హాజరై కార్మికులకు దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల శ్రమతోనే పుర ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటున్నారని తెలిపారు. కార్మికులు పనిచేయని పక్షంలో పరిసరాలన్ని అపరిశుభ్రంగా మారతాయని, కార్మికుల శ్రమ ఎంతో కష్టతరమైందని అన్నారు. వినుకొండ పట్టణంలో మున్సిపల్ కార్మికులు ప్రజలకు మెరుగైన సేవలు అందించడం వలన స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్రలో వినుకొండ మున్సిపాలిటీ అవార్డు సాధించడం అభినందనీయమన్నారు. గ్రామాలలో జలజీవన్ మిషన్ ద్వారా తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. పట్టణ పుర ప్రజలకు మెరుగైన సేవలందిస్తున్న మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్, చైర్మన్ దస్తగిరి షకీలను ఆయన అభినందించారు. కార్యక్రమంలో జిడిసిసిబి చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న చీఫ్‌విప్ జీవీ

పింఛన్ల పంపిణీలో కూటమి ప్రభుత్వం రికార్డు సృష్టించింది

ప్రజాశక్తి - వినుకొండ

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పింఛన్ల పంపిణీలో రికార్డులు సృష్టించిందని చీఫ్‌విప్ జి.వి.ఆంజనేయులు అన్నారు. సోమవారం బొల్లాపల్లి మండలం వడ్డెంగుంటలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. లబ్ధిదారులకు పింఛను సొమ్ము మొత్తాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ జీవీ గారు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సంక్షేమ కార్యక్రమాలను అందించడంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిడిసిసి బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండలంలో ఫించన్ల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణాన్ని తలపించింది. ఉదయం నుంచే సచివాలయ సిబ్బంది స్థానిక టిడిపి నాయకులతో కలిసి ఫించన్లు పంపిణీ చేశారు. లంకెలకూరపాడు గ్రామంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల నాగేశ్వరరావు పింఛన్ల పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు అత్తోట కృష్ణ, రవీంద్రారెడ్డి,సుబ్బారెడ్డి,అప్పిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

అర్హులైన వారందరికీ పింఛన్లు మంజూరు చేస్తామని సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలోని 22వ వార్డులో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఇంటింటికి తిరిగి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం టిడిపి పట్టణ అధ్యక్షులు మస్తాన్ వలీ, జనసేన నాయకులు తవిటి భావన్నారాయణ, మార్కెట్ యార్డు చైర్మన్ కోమటినేని శోభారాణి, టిడిపి నాయకులు దరవూరి నాగేశ్వరరావు, వార్డు నాయకులు మల్లాల నర్సయ్య మున్సిపల్ కమిషనర్ ఆనంద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల

పట్టణంలోని 12, 13, 22, 23 వార్డులో జరిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంఘ కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వరరావు, కార్పోరేషన్ డైరెక్టర్, పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావులు పాల్గొని లబ్దిదారులకు పింఛన్లు అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ డి.వేణు బాబు, జిల్లా నాయకులు తిరుమల కొండ నరసింహారావు, ఓర్చు క్రాంతి కుమార్, మంజుల వెంకటేశ్వర్లు, కొమెర అనంతరాములు, కొమెర శివ, మంజుల అంజి, దేరంగుల చెన్నకేశవులు, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

పింఛన్లు పంపిణీ చేస్తున్న ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ, మక్కెన

ప్రజాశక్తి - యడ్లపాడు

పట్టణంలోని 30, 31 వార్డులతో పాటు చిలకలూరిపేట మండలం రాజాపేట, నాదెండ్ల మండలం మల్లయ్యపాలెం, యడ్లపాడు మండలం కారుచోల గ్రామాల్లో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ కార్యక్రమాలోల్ల పాల్గొన్నారు. తొలుత రాజాపేట గ్రామంలో రూ.9.80 లక్షలతో నిర్మించనున్న ప్రాథమిక పాఠశాల ప్రహరీ నిర్మాణపనులకు, కారుచోల గ్రామంలో రూ.6 లక్షలతో చేపట్టిన ప్రాథమిక పాఠశాల భవనం మరమ్మతుల పనులకు శంకుస్థాపన చేశారు.కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, టీడీపీ జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, టీడీపీ నాయకులు కందిమళ్ల రఘురామారావు, కూటమి నాయకులు, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, ఎంపీడీవోలు, తహశీల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.

సచివాలయ వెల్ఫేర్ పై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - మాచర్ల :

స్థానిక 10, 11 వార్డులకు చెందిన వార్డు సచివాలయంలో పనిచేస్తున్న వెల్ఫేర్ బాలు నాయక్ ప్రజాప్రతినిధుల సమక్షంలో జరగాల్సిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో, ప్రజా ప్రతినిధులను పిలవకుండా ఒక్కడే వెళ్లి పంపిణీ చేస్తున్నాడని అతనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రజావాణి కార్యక్రమంలో తాహశీల్దార్ కిరణ్ కుమార్‌కు వైస్ చైర్మన్ వై.సిద్ధమ్మ వినతిపత్రం అందజేశారు.

బహుమతులతో పొందిన విద్యార్థులతో కె-రిడ్జ్ యాజమాన్యం

పల్నాడు బాలోత్సవంలో కె-రిడ్జ్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నవంబర్ 29, 30 తేదీలలో నరసరావుపేటలో జరిగిన పల్నాడు బాలోత్సవం 3వ పిల్లల పండుగలో తమ విద్యార్థులు ప్రతిభ చూపారని కె-రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు తెలిపారు. ఈమేరకు సోమవారం పాఠశాలలో అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. చైర్మన్ మాట్లాడుతూ తమ విద్యార్థులు విభాగాలలో 20 బహుమతులు సాధించారని తెలిపారు. సీనియర్, జూనియర్ విభాగంలో క్లాసికల్ డాన్స్, హ్యాండ్రైటింగ్, స్పెల్ బీ, స్టోరీ టెల్లింగ్ లలో 1వ స్థానం, క్విజ్, గ్రూప్ సింగింగ్ 2వ, సైన్స్ ఎక్స్పెరిమెంట్స్, స్పెల్ బీలో 4వ స్థానం, మోనో యాక్షన్ - కన్సొలేషన్, సీనియర్ విభాగంలో క్లాసికల్ డాన్స్, 3వ, ఫోక్ 1వ, స్పెల్ బీ 2వ, ఎలోక్యూషన్ 3వ, బెస్ట్ ఫ్రమ్ వేస్ట్ - 2వ, రంగోలి 2వ, పోస్టర్ ప్రెజెంటేషన్ 5వ, స్టోరీ అనాలిసిస్ - 2వ స్థానాలలో నిలిచారన్నారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కోమటనేని నాసరయ్య, ప్రిన్సిపాల్ జి.బర్నబాస్, అకడమిక్ హెడ్ టి.విజయరాజు, క్యాంపస్ ఇన్‌చార్జి కోటబాపూజి, ఎన్.హేమలత, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

చదువుతో పాటు విలువలూ ముఖ్యం

ప్రజాశక్తి-ముప్పాళ్ల

చదువుతో పాటు విలువలు చాలా ముఖ్యమని ముప్పాళ్ల ఎస్ఐ పి.అనిల్ కుమార్ అన్నారు. మండలంలోని గోళ్ళపాడు కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విలువలతో కూడిన విద్య అనే అంశంపై అవగాహన కార్యక్రమంలో నిర్వహించారు. ఎస్ఐ అనిల్ మాట్లాడుతూ మాట్లాడుతూ విద్యార్థులు మంచి పౌరులుగా ఎదగాలంటే నైతిక విలువలు కలిగి ఉండాలన్నారు. హెల్ప్ ఫౌండేషన్ సభ్యులు సోమశేఖర్ సహకారంతో తల్లిదండ్రులు విద్యార్థులకు చలికోట్లు పంపిణీ చేశారు. ఏపిఎమ్ బాలస్వామి, పాఠశాల ప్రిన్సిపల్ ఝాన్సీ సుహృల్లత, హెల్ప్ ఫౌండేషన్ అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబు, సభ్యులు సురేష్, మురళీకృష్ణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అవగాహనతోనే ఎయిడ్స్ వ్యాధి నివారణ సాధ్యం

ప్రజాశక్తి - అమరావతి

అవగాహనతోనే ఎయిడ్స్ వ్యాధి నివారణ సాధ్యమని డాక్టర్ మౌనిక అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా అమరావతిలో గుడ్ షెఫర్డ్ స్వచ్ఛంద సంస్థ, అమరావతి కోలోకేటెడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారు సోమవారం ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని అమరావతి కోలోకేటెడ్ వైద్యాధికారి ఎస్.మౌనిక ప్రారంభించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం దగ్గర ఏర్పాటు చేసిన మానవహరంలో డాక్టర్ మౌనిక, సిస్టర్ యాంటో మాట్లాడారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి కె.లక్ష్మీ మనోహర్, సిఐటియు నాయకులు సూరిబాబు, ఎంపిహెచ్ఎ, సిహెచ్‌ఓలు, గుడ్ షెఫర్డ్ సిస్టర్స్ డియానా, పావని, స్మిత సంస్థ సిబ్బంది, ఆశ వర్కర్లు, హెల్త్ సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - బెల్లంకొండ

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపల్ కే.కవిత మాట్లాడుతూ ప్రజలు ఎయిడ్స్ వ్యాధి పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ లక్ష్మి సులోచన మాట్లాడారు. ప్రధాన రహదారుల్లో ర్యాలీ నిర్వహించి ప్రజల్లో చైతన్యాన్ని కలిగించి, ప్రధాన కూడలిలో మనవహారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో డి.ఆదియ్య, వై.రమేష్‌బాబు, జి.కుసుమ కుమారి, ఏ.రత్నకుమారి, వి.బాలునాయక్, పి.రమేష్, బి.అంకమ్మ, ఆర్.అరుణ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా అమరావతిలో ర్యాలీ

ప్రజాశక్తి - విజయపురిసౌత్

స్థానిక ఏపీ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో వరల్డ్ ఎయిడ్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ షేక్ బాషా అధ్యక్షత వహించారు. గత నాలుగు రోజులు నుండి కళాశాలలో అనేక కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు, గ్రామ ప్రజలకు ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. వ్యాసరచన, వ్యక్తిత్వం, పెయింటింగ్, పోస్టర్ మేకింగ్, రెడ్ రిబ్బన్ ఆకారాన్ని విద్యార్థుల చేత ప్రదర్శించటం, గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మహేష్ మాట్లాడారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫిజిక్స్ లెక్చరర్ వెంకటరామిరెడ్డి, రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ కె.రత్నశేఖర్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలి

ప్రజాశక్తి - మంగళగిరి

ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా మంగళగిరి ఎయిమ్స్ మెడికల్ సైన్స్ విద్యార్థులు ఎయిడ్స్‌పై ప్రజలకు అవగాహన కలిగిస్తూ సోమవారం మంగళగిరిలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ అధికారిణి డాక్టర్ స్నేహరాజ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఎయిడ్స్‌పై అవగాహన ఉండాలన్నారు. ఎయిమ్స్ సిఏఫ్ఎం డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ప్రపంచఎయిడ్స్ డే సందర్భంగా అవగాహన ర్యాలీ జరిగింది. ర్యాలీలో ఎయిమ్స్ బిఎస్సి నర్సింగ్, నలంద ఒకేషనల్ ఇంటర్మీడియట్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్స్ నర్సింగ్ విద్యార్థులు, నలంద ఒకేషనల్ విద్యార్థులు, అవంతిక దేవి, కాలేశ్వరి, బలరాం, స్టాఫ్ నర్సులు శ్రీలక్ష్మి, లక్ష్మి, డాక్టర్ అనంత ప్రకాష్, శ్రీలక్ష్మి, రవి,హెడ్ నర్సులు, స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని ఏఎస్ఎన్ ఫార్మసీ కళాశాల ఐపిఏఎస్ఎఫ్ ఏఎస్ఎన్ చాప్టర్, ఎన్ఎస్ఎస్ యూనిట్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం ఎయిడ్స్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆటోనగర్ ప్రాంతంలో 'ఎయిడ్స్ నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత' నినాదంతో నిర్వహించిన ర్యాలీలో ఎయిడ్స్ నియంత్రణకు తీసుకోవాల్సి జాగ్రత్తలపై ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వెంకటరమణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ టి జ్యోతి బసు, కె.కల్యాణ్ చక్రవర్తి, మెంటార్ పి. భార్గవి, చాప్టర్ మెంబర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

తెనాలిలో కరపత్రాలు పంచుతున్న విద్యార్థులు

ప్రజాశక్తి - తుళ్లూరు

మండల పరిధిలోని పెదపరిమిలో గుడ్ షెపర్డ్ సిస్టర్స్ సంస్థ వారి చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ జరిగింది. ఎంపిపి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ ఎం శశిరేఖ,గుడ్ షెపర్డ్ కాన్వెంట్ సంస్థ ప్రతినిధి పి.అనిల్ కుమార్, స్థానికులు పాల్గొన్నారు.

ఫొటో 1, 2

ప్రజాశక్తి - ఫిరంగిపురం

దీనపూర్ క్యాంపస్‌లోని ఆర్‌సిజెసి సెయింట్ స్వావియర్ ఫార్మసీ కాలేజీ విద్యార్థులు ర్యాలీ నిర్వహించి ప్రజలకు ఎయిడ్స్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సిజెసి ప్రిన్సిపాల్ ఎం.డి.సుదర్శన్, ఫార్మసీ ప్రిన్సిపాల్ డి.జీవన్ మణిబాబు, పిఎస్ఏ నవీన్ నాయక్, హెూమ్ గార్డు షంషుద్దీన్ మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

దీక్షల్లో పాల్గొన్న కార్మికులు

363వ రోజుకు చేరిన సిమెంట్ కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి-తాడేపల్లి

చట్టపరంగా తమకు రావలసిన బకాయిలు కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు సోమవారం నాటికి 363వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను వై.సాంబశివరావు, ఎం.ఆశీర్వాదం, బి.అంకయ్య, తుపాకుల నాగేశ్వరావు, సిహెచ్.పిచ్చయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికైనా కార్మికుల సమస్యను పరిష్కరించి ప్రజా ప్రభుత్వం అనిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీక్షల్లో బత్తుల భూలక్ష్మి, దేరంగుల రమణమ్మ, వేము రిబ్కా, దామవరపు సువర్ణ కుమారి, మొలక శారదా కూర్చున్నారు. కార్యక్రమంలో రాపూరి ఇశ్రాయిల్, కె.హగ్గయ్య, డి.నాగేశ్వరావు, హిమాంబి, దుర్గాభవాని, శారమ్మ రమాదేవి, ఎ.విజయశ్రీ, బి.సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చిల్లపల్లి శ్రీనివాసరావు

టీకేఆర్ ఫుడ్ కోర్ట్‌ను సందర్శించిన చిల్లపల్లి

ప్రజాశక్తి - మంగళగిరి

స్థానిక ఆటోనగర్‌లోని టీకేఆర్ (తిరుమల శెట్టి కొండలరావు) ఫుడ్ కోర్ట్ ను ఆదివారం రాత్రి ఏపీఎంఎస్ఐడిసి చైర్మన్ జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ చిలపల్లి శ్రీనివాసరావు సందర్శించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కొండలరావు చిల్లపల్లికి శాలువా కప్పి స్వాగతం పలికారు. నూతనంగా షాపులు ఏర్పాటు చేసిన వారికి చిల్లపల్లి శుభాకాంక్షలు తెలియజేశారు. చిల్లపల్లి వెంట జనసేన పార్టీ నాయకులు చిట్టెం అవినాష్, జొన్నా రాజేష్ ఉన్నారు.

లక్ష్మీనృసింహునికి బంగారు కిరీటం బహూకరణ

ప్రజాశక్తి - మంగళగిరి

పట్టణానికి చెందిన మాజీ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానం ధర్మకర్త వెనిగళ్ళ ఉమాకాంతం, భాగ్యలక్ష్మి కుటుంబ సభ్యులు, బంధువులు బంగారం పూత పూయించిన మూడు కిరీటాలు, 6 కర్ణాభరణాలు సోమవారం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వెనిగళ్ళ శివకుమార్ లక్ష్మి, తిరువతమ్మ దంపతులు, జొన్నాదుల వెంకటేశ్వరరావు, రేవతి దంపతులు, మునగాల వెంకట శివ ప్రసాద్, లావణ్య దంపతులు, పడవల షణ్ముఖరావు, భిక్షావతి దంపతులు, జొన్నాదుల ధనుంజయరావు, నీలిమ దంపతులు, వెనిగళ్ళ భవాని ప్రసాద్, బాలాజీ పాల్గొన్నారు. దేవస్థానం ప్రధాన అర్చకులు దివి అనంత పద్మనాభాచార్యులు, అర్చకులు నల్లూరి రఘు కళ్యాణం నిర్వహించారు. దేవస్థాన కార్యనిర్వహణాధికారి అండ్ సహాయ కమిషనర్ కె.సునీల్ కుమార్ పర్యవేక్షించారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఆరు అర్జీలు

ప్రజాశక్తి - పొన్నూరు

స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)కార్యక్రమానికి 6 ఫిర్యాదులు (రెవిన్యూ-1, పంచాయతీ రాజ్కృ1, మునిసిపల్ కృ2, సోషల్ వెల్ఫేర్కృ1 హెల్త్ కృ1) అందినవని తహసీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ తెలిపారు. ఫిర్యాదులు పరిశీలించి సంబంధిత శాఖలకు పంపి సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర రావు వివిధ మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపు

ప్రజాశక్తి - తెనాలి

నాలుగు రోజులుగా పట్టణ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్‌కు అడ్డంకిగా ఉన్న ఆక్రమణలను తొలగించేందుకు పోలీసులు కసరత్తు చేస్తున్నారు. తొలుత మారీసు పేటలో వ్యర్థాలు సేకరించి గోతాలలో నింపి రోడ్డుకు ఇరువైపులా ఉంచిన వాటిని తొలగింపజేశారు. వెల్డింగ్ పనులు చేస్తున్నవారు రోడ్డు మార్జిన్‌లో ఉంచిన సామగ్రిని తొలగింపజేశారు. వెంచుపేట బ్రిడ్జి డౌన్లో సోమవారం సిఐ ఎస్.సాంబశివరావు రోడ్డుకు ఇరువైపులా పండ్ల వ్యాపారులు రోడ్డు మీదకు వచ్చి వ్యాపారాలు నిర్వహించడం పట్ల అభ్యంతర వ్యక్తం చేశారు. వారిని సాధ్యమైనంత వెనక్కు జరుపుకోవాలని సూచించారు. ఎస్ఐ ప్రకాశరావు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

డిజిటల్ లెర్నింగ్ రిసోర్స్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

వడ్డేశ్వరం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో డిజిటల్ లెర్నింగ్ రిసోర్స్ సెంటర్‌ను పాఠశాల మౌలిక వసతుల అభివృద్ధి కల్పన కార్పొరేషన్ చైర్మన్ కె.రాజశేఖర్, డిజిటల్ ల్యాబ్‌ను పాఠశాల స్థల దాత బచ్చు లక్ష్మీనారాయణ సోమవారం ప్రారంభించారు. రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు పాఠశాలకు విధిగా హాజరుకావాలని, ఉన్నత చదువులు చదువుకొని భవిష్యత్తులో ముందుకు రావాలని ఆకాంక్షించారు. అనంతరం రాజశేఖర్‌ను గ్రామ పెద్దలు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాకుమాను జోజప్ప, ఉపాధ్యాయులు చావా శ్రీనివాసరావు, ఎం.రవి, సుబ్బలక్ష్మి, రమాదేవి, విజయ్ కుమారి, ఉమాదేవి, అనిలా సుల్తానా, విశ్రాంత ఉపాధ్యాయులు సుధాకర్, గ్రామ నాయకులు కాట్రగడ్డ మధుసూదనరావు, పాఠశాల కమిటీ చైర్మన్ బషీర్ ఉన్నిసా తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ లెర్నింగ్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న లక్ష్మీనారాయణ

మాట్లాడుతున్న కర్ణాటక మాజీ ఎమ్మెల్యే సౌమ్యరెడ్డి

ప్రజాభీష్టం మేరకే నాయకుల ఎన్నిక

ప్రజాశక్తి - తాడికొండ

ప్రజల అభిప్రాయాన్ని సేకరించి పదవులను ఇవ్వాలనే కార్యక్రమాన్ని దేశంలో మొదటిసారిగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టింది అని ఏఐసీసీ అబ్జర్వర్ కర్ణాటక మాజీ ఎమ్మెల్యే సౌమ్యరెడ్డి అన్నారు. సోమవారం తాడికొండలోని పాత సినిమాహాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గుంటూరు డిసిసి పదవికి అర్హులైన వారిని నాయకులు కార్యకర్తల వద్ద నుండి సేకరించిన అభిప్రాయం మేరకు ఎన్నుకుంటామని తెలిపారు. నేపథ్యంలో జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు చిలక విజయ్ కుమార్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అనాధలను ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న సిఐ వీరానయక్

ప్రజాశక్తి - పొన్నూరు

దిక్కులేని అనాధలను స్వచ్ఛందంగా ఆదరించి ఆదుకోవాలని పొన్నూరు అర్బన్ సిఐ ఎల్.వీరా నాయక్ పేర్కొన్నారు. ఈనెల 7న వార్షికోత్సవ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో నిడుబ్రోలు శాంతోమ్ కరుణాలయం నందు ఏర్పాటు చేసిన ప్రేమ విందు కార్యక్రమ కరపత్రాన్ని స్థానిక మార్కెటింగ్ యార్డులో సోమవారం ఆయన ఆవిష్కరించారు. కరపత్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో చల్లా వెంకట్రామిరెడ్డి, శివరామిరెడ్డి, బాలకృష్ణారెడ్డి, అంబటి పూర్ణ పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్‌లో అర్జీలు స్వీకరించిన అధికారులు

ప్రజాశక్తి - తెనాలి

పట్టణంలోని పురపాలక సంఘం, సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అధికారులు ప్రజా సమస్యలు తెలుసుకుని, వారి నుంచి లిఖితపూర్వకంగా అర్జీలు స్వీకరించారు. మున్సిపల్ కార్యాలయంలో స్వీకరించిన అర్జీల వివరాలను కమిషనర్ జె.రామ అప్పలనాయుడు వివరించారు. కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో నాలుగు అర్జీలను స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. అర్జీలను సంబంధిత విభాగాలకు పంపి పరిష్కారానికి చర్యలు తీసుకోనున్నట్లు అధికారులు వెల్లడించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కమిషనర్ అప్పలనాయుడు

భోగి మణిహార శతక గ్రంథావిష్కరణ

ప్రజాశక్తి - పొన్నూరు

భక్తి పారవశ్యం భోగి మణిహార శతకమని సంస్కృత కళాశాల విశ్రాంత ప్రధానాచార్యులు డాక్టర్ వేదాల వెంకట సీతారామాచార్యులు అన్నారు. స్థానిక శ్రీ భావనారాయణ స్వామి దేవాలయ ప్రాంగణంలో భోగి మణిహార శతక గ్రంథావిష్కరణ సోమవారం జరిగింది. సంస్కృత కళాశాల పూర్వ విద్యార్థి నాదెళ్ల భార్గవ రామచంద్రన్ రచించిన గ్రంథాన్ని డాక్టర్ వేదాల సీతారామాచార్యులు చేతులమీదుగా ఆవిష్కరించారు. సీతారామాచార్యులు, బ్రాహ్మణ మహాసభ పూర్వాధ్యక్షులు పి.వి.ఎస్.ఎస్.వి.ప్రసాద్, ఆగమ శాస్త్ర నిపుణులు నాగలింగం హరిహర పంత్ శివాచార్య మాట్లాడారు. సభలో విశ్రాంత తెలుగు పండితులు పిన్నమనేని గాంధీ, ఎం.కృష్ణ కిషోర్, దావులూరి రాజేంద్రప్రసాద్, పరాశరం శేషు కుమారి, నాగలింగం చంద్రో బసవేశ్వర్ పాల్గొన్నారు.

జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో నిర్మల పాఠశాల విద్యార్థుల ప్రతిభ

అభినందన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, సిబ్బంది

ప్రజాశక్తి -మంగళగిరి రూరల్

కోరాడలోని సెయింట్ జోసెఫ్ సి.సి.ఆర్. విద్యానిలయంలో నిర్వహించిన సిఎస్ఏ జాతీయస్థాయి క్రీడీ పోటీల్లో ఆత్మకూరు నిర్మల ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థుల ప్రతిభ చూపారు. ఈమేరకు పాఠశాలలో సోమవారం సంబరాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ జాన్ పాల్ హాజరయ్యారు. మొత్తం 28 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. ఖో.ఖో బాలుర విభాగంలో ప్రథమ బహుమతి, బాలికల విభాగంలో ద్వితీయ బహుమతి, వాలీబాల్ బాలుర విభాగంలో తృతీయ బహుమతి, డిస్కస్ త్రోలో తృతీయ బహుమతి సాధించినట్లు వివరించారు. బాయ్స్ టీమ్ గేమ్స్ కేటగిరిలో చాంపియన్ షిప్ సొంతం చేసుకొని నిర్మల హైస్కూల్ ప్రతిభను మరోసారి చాటారని పేర్కొన్నారు. ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో అండర్ 14, 17, 19 విభాగాలలో నిర్మలా హైస్కూల్ విద్యార్థులు 3వ లెవల్ ఒకరు, 4వ లెవల్ లో ముగ్గురు విజయాన్ని కైవసం చేసుకున్నారు. కరస్పాండెంట్ సిస్టర్ జాన్పాల్, ప్రధానోపాధ్యాయులు సిస్టర్. జ్ఞాన సౌందరి విద్యార్థులకు మెమెంటోలను ప్రదానం చేశారు. విద్యార్థులకు శిక్షణను ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటలక్ష్మి మిస్సు, పాల్రాజ్ సార్ను, శ్యామ్ సారన్ను ప్రత్యేకంగా అభినందించారు.

పి.జి.ఆర్.ఎస్‌లో నాలుగు అర్జీలు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నాలుగు అర్జీలు స్వీకరించినట్లు తెనాలి తహశీల్దార్ కె.వి.గోపాలకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు శాఖ అధికారుల పాల్గొన్నారు. మారీసుపేటలో తల్లిని ఇబ్బంది పెడుతున్న కొడుకును అరెస్టు చేయాలంటూ ఒక అర్జీ, బుర్రిపాలెం పంచాయతీ పరిధిలో సమస్యపై ఒక అర్జీ, పెదరావూరు గ్రామంలో భూవివాదంపై మరో అరీ వచ్చినట్లు తహశీల్దార్ తెలిపారు.

సదస్సు బ్రోచర్‌ను ఆవిష్కరించిన ఉపకులపతి ప్రొఫెసర్ కే. గంగాధరరావు

వర్సిటీలో రసాయన శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో

జనవరి 7,8 తేదీల్లో జాతీయ సదస్సు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం రసాయనశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 2026 జనవరి 7%-%8 తేదీలలో జరిగే "ఆచార్య నాగార్జున ఆల్కెమికల్ వారసత్వం - సాంప్రదాయిక మరియు ఆధునిక దృక్పథాలు అంశంపై యుజిసి స్పాన్సర్డ్ రెండు రోజుల జాతీయ సదస్సు బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం జరిగింది. బ్రోచర్‌ను ఉపకులపతి ప్రొఫెసర్ కే. గంగాధర్‌రావు విడుదల చేయగా, రెక్టర్ ప్రొఫెసర్ ఆర్.శివరాం ప్రసాద్ మరియు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. సింహాచలం, ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ తరపున ప్రొఫెసర్ జి. రోశయ్య లు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొఫెసర్ గంగాధర్‌రావు మాట్లాడుతూ, జాతీయ సదస్సు, యువ పరిశోధకులకు ఒక విలువైన వేదిక అవుతుందని అన్నారు. ప్రపంచ శాస్త్రీయ వేదికపై భారతీయ జ్ఞానవ్యవస్థకు ఉన్న ప్రాముఖ్యతను వెలికితీసే కార్యక్రమముగా ఆయన అభినందించారు. రెక్టర్ ప్రొఫెసర్ ఆర్. శివరాం ప్రసాద్ మరియు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. సింహాచలం మాట్లాడుతూ విశ్వవిద్యాలయం తరపున సదస్సు అన్ని విధాల సహకారం అందిస్తామని తెలిపారు. ప్రత్యేక అతిథి ప్రొఫెసర్ జి. రోశయ్య మాట్లాడుతూ శాస్త్ర సంప్రదాయాల సమ్మిళిత పరిశోధనలను ప్రోత్సహించడంలో ఉన్నత విద్యా మండలి ఎల్లప్పుడూ విశ్వవిద్యాలయాలకు తోడ్పడుతుందని పేర్కొన్నారు. సదస్సు డైరెక్టర్ మరియు రసాయనశాస్త్ర విభాగానికి చెందిన ప్రొఫెసర్ దిట్టకవి రామచంద్రన్ మాట్లాడుతూ జాతీయ సదస్సు థీమ్స్, రిజిస్ట్రేషన్ వివరాలు, ఆహ్వానిత ప్రసంగకర్తలు మరియు సారాంశాల సమర్పణ తదితర వివరాలను వివరించారు. బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సెంటర్ ఫర్ ఆంధ్ర ప్రదేశ్ స్టడీస్ సభ్యులు బి మల్లికార్జున రావు, సదస్సు ట్రెజరర్ డాక్టర్ బి భరత్, ఆచార్య సుబ్బారావు, ఆచార్య రమేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ గుంటూరు జిల్లా నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-గుంటూరు

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా కె.పవన్ కుమార్, షేక్.సమీర్ ఎన్నికయ్యారు. బ్రాడీపేటలోని సంఘ కార్యాలయంలో జరిగిన ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభల్లో 15 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా ఉపాధ్యక్షు లుగా రూపస్, సౌమ్య, సహాయ కార్య దర్శులుగా అన్సారి, అమృత వర్షిణి, కిరణ్ దాసరి కమిటీ సభ్యులుగా యశ్వంత్, సుర్జిత్, అజయ్, అభిలాష్, అనిల్, నవదీప్ తదితరులు ఎన్నికయ్యారు.

కె.పవన్ కుమార్, షేక్.సమీర్

పెంచలయ్య హత్యకు నిరసన తెలియజేస్తున్న సిపిఎం, వివిధ సంఘాల నాయకులు

పెంచలయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి-గుంటూరు

నెల్లూరులో గంజాయి మాఫియా ఆగడాలకు వ్యతిరేకంగా పోరాడుతూ మాఫియా దాడిలో ప్రాణాలు కోల్పోయిన పెంచలయ్య కుటుంబానికి న్యాయం చేయాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబురావు డిమాండ్ చేశారు. సోమవారం గుంటూరు శంకర్ విలాస్ సెంటర్లో సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజులలో డ్రగ్స్, గంజాయిని రూపుమాపుతామని చెప్పిందని, ఆచరణలో దీనికి భిన్నంగా జరుగుతుందని విమర్శించారు. గంజాయి, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రభుత్వం ఈగల్ పేరుతో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి దానికి ఐజి స్థాయి అధికారిని చీఫ్‌గా నియమించిందన్నారు. గంజాయికి వ్యతిరేకంగా ప్రజల్ని చైతన్యం చేస్తూ ప్రాణాలు కోల్పోయిన పెంచలయ్య కుటుంబాన్ని ఈగల్ చీఫ్ పరామర్శించేనే లేదన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి రాష్ట్ర హెూంమంత్రికి లేఖ రాసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం గంజాయి, డ్రగ్స్ కు వ్యతిరేకంగా పోరాడుతున్న వారికి అండగా నిలవాల్సింది పోయి కనీసం స్పందించకపోవడం సరికాదన్నారు. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు గంజాయి, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా స్పందించాలని కోరారు. వివిధ ఘర్షణల సందర్భంగా ప్రాణాలు కోల్పోయిన వారికి ఉద్యోగాలు కల్పించిందని, అలాంటిది సమాజాన్ని పట్టిపీడిస్తున్న డ్రగ్స్, గంజాయికి వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలు కోల్పోయిన పెంచలయ్య కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాశం రామారావు, ఐద్వా జిల్లా కార్యదర్శి ఎల్.అరుణ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వై.కష్ణకాంత్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షురాలు ఎస్.పద్మ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పవన్‌కుమార్ తదితరులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా, రాష్ట్రంలోనూ యువతను, విద్యార్థులను పట్టిపీడిస్తున్న గంజాయి, డ్రగ్స్ మాఫియాపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. గంజాయి, డ్రగ్స్‌కు బానిసలుగా మారిన వారికి ప్రభుత్వం రిహాబిలిటేషన్ సెంటర్స్ ఏర్పాటు చేసి వైద్యం అందించాలని కోరారు. పెంచలయ్య కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వై. నేతాజి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.నళినీకాంత్, ఈమని అప్పారావు, ఎన్.భావన్నారాయణ, బూరుగ వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు యం.ఎ.చిష్టి, బి.లక్ష్మణరావు, బి.ముత్యాలరావు, నాయకులు కట్లగుంట శ్రీనివాసరావు, జి.రమణ, షేక్ ఖాశీం షహీద్, షేక్ బాషా, షేక్ సలీం, బి. సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారం వేగవంతం కావాలి : జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

గ్రీవెన్స్‌లో అందిన ఆర్జీల పరిష్కారం వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమంలో గ్రీవెన్స్‌పై కలెక్టర్ సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ కొన్ని సమస్యలు మళ్లీ వస్తున్నాయని, వాటికి స్పష్టమైన పరిష్కారం చూపకపోవడం వలన అలా జరుగుతున్నాయని భావించాల్సి ఉంటుందని చెప్పారు. మరల వచ్చిన అర్జీలలో పెండింగ్ ఉండటానికి కారణాలు వివరణాత్మకంగా సమర్పించాలని ఆదేశించారు. ఎక్కువ సంఖ్యలో సమస్యల పరిష్కారానికి అందుతున్న అర్జీలు ఆధారంగా శాఖల వారీగా, మండలాల వారీగా విశ్లేషణ చేస్తామని కలెక్టర్ అన్నారు. ఆయా శాఖలు, మండలాల్లోనే ఎక్కువ సమస్యలు రావడానికి కారణాలు, సంబంధిత శాఖలు, మండలాల పనితీరు విశ్లేషణ చేయడం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి, రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసరావు, డిప్యూటీ కలెక్టర్‌లు గంగరాజు, లక్ష్మికుమారి, శ్రీనివాస్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ ఎ తమీమ్ అన్సారియా

మలేరియా సిబ్బందికి ప్రత్యామ్నాయ భవనం కేటాయించాలి

గుంటూరు నగరంలో మలేరియా సిబ్బంది కోసం ప్రత్యామ్నాయ భవనం కేటాయించాలని కోరుతూ సిబ్బంది గ్రీవెన్స్‌లో సిబ్బంది అర్జీ అందచేశారు. నగరంలో మలేరియా నివారణ సిబ్బంది కోసం, పరికరాల కోసం పట్టాభిపురం జూట్‌మిల్లు ఎదురుగా ఉన్న మున్సిపల్ కాంప్లెక్స్‌లో నాలుగు గదులు గతంలో ఇచ్చారని, ఇప్పుడు వాటిని కాంట్రాక్టర్ రాత్రికి రాత్రి తాళాలు పగులగొట్టి, సామాన్లు బయట పడవేశారని తెలిపారు. నెల క్రితం ఖాళీ చేయాలని నోటీసులు ఇచ్చారని, దీనిపై ప్రత్యామ్నాయ భవనం చూపాలని నగర కమిషనర్‌ను కోరగా వారు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. కానీ శనివారం రాత్రి కార్పొరేటర్ ఫోన్ చేసి, సామన్లు మొత్తం తీసుకెళ్లాలని చెప్పారన్నారు. ఖాళీ చేయటానికి సమయం అడిగితే బయట పడేస్తాం అని చెప్పారన్నారు. తాళాలు పగలగొట్టి భవనంలోకి గదులలోకి ప్రవేశించి, కంప్యూటర్లు, మందులు, ఇతర వస్తువులు అన్నీ బయట పడేశారన్నారు. నేడు 40 మంది నేడు రోడ్డుపై నిలబడి విధులు నిర్వహించాల్సి వస్తుందని, కావున ప్రత్యామ్నాయ భవనం ఏర్పాటు చేయాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో ఘంటసాల శ్రీనివాసరావు, ఇతర సిబ్బంది ఉన్నారు.

ఇళ్లు కోల్పోతున్న వారికి తగిన పరిహారం ఇవ్వాలి

తాడేపల్లిలోని కెఎల్ కాలనీల ఐరన్ బ్రిడ్జి నిర్మాణంలో భాగంగా ఇళ్లు కోల్పోతున్న వారికి తగిన పరిహారం ఇవ్వాలని బాధితులు సిపిఎం నాయకులతో కలిసి గ్రీవెన్స్‌లో అర్జీ అందచేశారు. గత 40 సంవత్సరాలుగా కాలనీలో ప్రజలు నివాసం ఉంటున్నారని, ఇప్పుడు ఐరన్ బ్రిడ్జి నిర్మాణం పేరుతో ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఇళ్లు ఖాళీ చేయాలని అధికారులు వత్తిడి తెస్తున్నారని తెలిపారు. రెండు సెంట్ల స్థలం ఇస్తామని ఇప్పుడు 66 గజాలే ఇస్తున్నారని, పరిహారం కూడా నామమాత్రంగా ఇస్తున్నారని తెలిపారు. అందరూ కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నామని, అద్దె ఇళ్లలో ఉండలేమని తెలిపారు. కావున ప్రభుత్వం సరైన పరిహారం ఇవ్వాలని, రెండు స్థలం ఇచ్చి, గృహ నిర్మాణ పథకంలో ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూరుగ వెంకటేశ్వర్లు, నాయకులు డి.వి.భాస్కర్‌రెడ్డి, రామకృష్ణ, పి.అన్నపూర్ణ, కె.ధన తదితరులు పాల్గొన్నారు.

మోటారు వాహన ఫిట్నెస్ ఛార్జీలు ఉపసంహరించుకోవాలి

మోటార్ వాహనాల పై కేంద్ర ప్రభుత్వం పెంచిన వాహన ఫిట్నెస్ చార్జీలు ఉపసంహరించుకోవాలని జిల్లా కలెక్టర్‌కు సిఐటియు ఆధ్వర్యంలో అర్జీ అందచేశారు. ఈ సందర్భంగా ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు నన్నపనేని శివాజీ, సిఐటియు జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మణరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఈ మధ్యకాలంలో మోడల్ తక్కువ వాహనాలకు ఫిట్నెస్ చార్జీలు పది రెట్లు పెంచిందన్నారు. ఇప్పటికే పెట్రోల్, డీజిల్ గ్యాస్, ఇన్సూరెన్స్ ప్రీమియం అన్ని రకాల ఫీజు లు పెనాల్టీలు పెరిగి రవాణా రంగం సంక్షో భంలో ఉందని, పెంచిన చార్జీలు ఉపసం హరించు కోవాలని డిమాండ్ చేశారు. అర్జీ ఇచ్చిన వారిలో జిల్లా ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్య క్షులు షేక్.మస్తాన్వలి, నగర కార్యదర్శి జి.శంకర్, తన్నీరు శ్రీరాములు జి రాజా రమేష్ పాల్గొన్నారు.

ఎఎన్‌ఎంలపై పనిభారం తగ్గించాలని వినతి

సచివాలయాల్లో పనిచేస్తున్న ఏఎన్‌ఎంలపై పనిభారం తగ్గించాలని ఎపి హంస, ఎపిఎన్‌జిఒ అసోసియేషన్ల ఆధ్వర్యంలో ఏఎన్ ఎంలు పెద్ద సంఖ్యలో గ్రీవెన్స్‌లో అర్జీ అందజేశారు. హంస జిల్లా అధ్యక్షులు బి.నాగవర్ధన్, ఎపిఎన్‌జిఒ జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావురావు మాట్లాడుతూ మాతా, శిశు మరణాలు తగ్గించటమే లక్ష్యంగా, ప్రజలకు నిత్యం ఆరోగ్య సేవలు అందించాల్సిన ఏఎన్‌ఎంలను వివిధ రకాల సర్వేల పేరుతో మున్సిపల్ అధికారులు ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. పిల్లలకు అతి ముఖ్యమైన వ్యాధి నిరోధక టీకాలు అందించటం, ప్రజల ఆరోగ్య స్థితిగతులను తెలుసుకోవటానికి కమ్యూనికబుల్, నాన్ కమ్యూని కబుల్ సర్వే, క్యాన్సర్ సర్వే, లెప్రసి సర్వే, బడిపిల్లల కొరకు ఆర్‌బిఎస్‌కె సర్వే, మలేరియా, డెంగ్యూ జ్వరాల బారినుండి కాపాడటానికి ఫ్రైడే - డ్రై డే, మాతా శిశు సంరక్షణలో భాగంగా గర్భిణుల నమోదు, హై రిస్క్ గర్భిణుల సేవలు, వంటి అనేక వైద్య సంభందిత సేవలతో రేయింబగల్లు పనిచేస్తున్న ఏఎన్‌ఎంలను వారికి ఎటువంటి సంబంధం లేని మున్సిపాలిటీ సర్వేలు చేయించటం సరికాదన్నారు. అదనపు పనుల వల్ల తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, ఆ పనుల నుండి మినహాయించాలని కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సానుకూలంగా స్పందించారని, పెన్షన్లు పంపిణీలో భాగస్వాములు కావాలని, ఇతర అదనపు పనుల నుండి మినహాయించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు.

జిఎంసి గ్రీవెన్స్‌కు 21 అర్జీలు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో పట్టణ ప్రణాళిక విభాగం, ఇంజినీరింగ్, రెవెన్యూ, ప్రజా రోగ్య విభాగాలకు సంబంధించి 21 అర్జీలు అందాయి. నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ప్రజల నుండి అర్జీలు స్వీకరించి, సంబంధిత విభాగాల అధికారులకు అందచేసి, పరిష్కా రానికి ఆదేశించారు. ప్రజలు ఇచ్చిన అర్జీలు సకాలంలో పరిష్కరించాలని, పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. తొలు త డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం ద్వారా ఫోన్‌లో 21 అర్జీలు స్వీకరించారు. కార్యక్ర మంలో అదన పు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్. శ్రీనివాస్, బి.శ్రీని వాసరావు, డిప్యూటీ సిటిప్లానర్ సూరజ్ కుమార్, ఎస్ఈ (ఇంచార్జి) సుందర్రామిరెడ్డి, సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, మేనేజర్ బాలాజీ బాష పాల్గొన్నారు.



అర్జీలు స్వీకరిస్తున్న కమిషనర్